ప్రజాశక్తి

బుధవారం 18 జూన్ 2025

8 పేజీలు



విశాఖపట్నం



అనకాపల్లి

ఉన్నతాధికారులంతా విశాఖలోనే..!

◆ యోగా డే ఏర్పాట్లలో నిమగ్నం ◆ రాత్రీ, పగలూ విధులు



బీచ్ రోడ్డులో ఏర్పాట్లను పరిశీలిస్తున్న ఉన్నతాధికారులు

ప్రజాశక్తి - గ్రేటర్ విశాఖ బ్యూరో

రాష్ట్రం మొత్తం విశాఖ వైపే చూస్తోంది. ఈ నెల 21న విశాఖ వేదికగా అంతర్జాతీయ యోగా దినోత్సవం రికార్డు స్థాయిలో జరుగుతుండటం, దానికి ప్రధాని మోడీ హాజరుకానుండటంతో భారీ ఎత్తున జన సమీకరణ చేసే ప్రక్రియలో భాగంగా అందరినీ ఇక్కడికే రాష్ట్ర ప్రభుత్వం తరలిస్తోంది. వివిధ జిల్లాలకు చెందిన ఉన్నతాధికారులకు, రాష్ట్ర స్థాయి పలు కీలక శాఖలకు చెందిన అధికారులంతా మంగళవారానికే నగరానికి చేరుకున్నారు. రాష్ట్ర స్థాయి ప్రభుత్వ శాఖల డైరెక్టర్లు, కార్యదర్శులు, ఐఎఎస్ అధికారుల పర్యవేక్షణ బుధవారం నుంచి ప్రభుత్వ ఆదేశాలతో జరుగనుంది. 'యోగా అతిపెద్ద ఈవెంట్. దీని మేనేజిమెంట్ అంతా మనది' అంటూ ముఖ్యమంత్రి చంద్రబాబు స్వయంగా అధికారులకు సోమవారం విశాఖ నుంచి దిశానిర్దేశం చేయడం తెలిసిందే. ఈ ఉన్నతాధికారులకు ఇప్పటికే విశాఖలో 'యోగా' డ్యూటీలను వేసింది. మెజారిటీ జిల్లాలకు చెందిన డిప్యూటీ కలెక్టర్లు, మున్సిపల్ కమిషనర్లు, ఉమ్మడి ఉత్తరాంధ్ర జిల్లాలకు చెందిన తహశీల్దార్లు, ఎంపిడిఒలు, విఆర్ఒలు, విద్యుత్, విద్యాశాఖ, రెవెన్యూ ఇలా క్రమంలోనే విశాఖ సాగర తీరానికి ఆనుకుని ఆర్కె బీచ్ నుంచి భీమిలి వరకూ రోడ్డు మార్గంలో గ్రీన్ మ్యాట్‌లను యోగా కోసం ప్రభుత్వం సిద్ధం చేసింది.

విపరీత ప్రచారం

రాష్ట్రంలో అధికారం చేపట్టిన కూటమి పార్టీలు, ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు రాష్ట్ర ప్రయోజనాలన్నీ 'యోగా'తో ముడిపడి ఉన్నాయన్నట్టుగా నెల రోజులుగా చేస్తున్న ప్రచారం, దేశ ప్రధాన మంత్రి నరేంద్రమోడీ విశాఖకు రాక నేపథ్యంలో జూన్ 21న అంతర్జాతీయ యోగా దినోత్సవ కార్యక్రమం కోసం భారీ ఎత్తున జన సమీకరణకు కూటమి శ్రేణులు సిద్ధమయ్యాయి. అధికార యంత్రాంగం మొత్తాన్ని ఈ పనిలో నిమగ్నం కావాలంటూ సుమారు 45 కీలక రాష్ట్ర ప్రభుత్వ శాఖలన్నిటినీ ప్రభుత్వం రంగంలోకి దించింది. రాష్ట్రంలోని రెండు మూడు జిల్లాలు మినహాయిస్తే అన్ని జిల్లాల నుంచీ మున్సిపల్ కమిషనర్లు, మిగతా 2లో..



సముద్ర జలాల్లో అర్నాల యుద్ధ నౌక

నేడు భారత నావికాదళంలోకి అర్నాల

ఎన్నో ప్రత్యేకతలు ఈ యుద్ధనౌక సొంతం

ప్రజాశక్తి - ఎంవిపి.కాలనీ

డైరెక్టరేట్ ఆఫ్ షిప్ ప్రొడక్షన్ మార్గదర్శకత్వంలో కొల్‌కతాలోని కట్టుపల్లిలో యుద్ధనౌకల పర్యవేక్షణ బృందాల నేతృత్వాన నిర్మించబడిన మొదటి యాంటీ సబ్‌మెరైన్ వార్ ఫేర్ షాలో వాటర్ క్రాఫ్ట్ నౌక అర్నాలను విశాఖపట్నంలోని నావల్ డాక్‌యార్డ్‌లో బుధవారం ప్రారంభించేందుకు భారత నావికాదళం ఏర్పాట్లు పూర్తి చేసింది. తూర్పు నేవల్ కమాండ్ ఫ్లాగ్ ఆఫీసర్, కమాండింగ్ ఇన్ చీఫ్, వైస్ అడ్మిరల్ రాజేష్ పెంధార్కర్ ఆధ్వర్యంలో నిర్వహించనున్న ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా చీఫ్ ఆఫ్ డిఫెన్స్ స్టాఫ్ జనరల్ అనిల్ చౌహాన్ హాజరు కానున్నారు. పదహారు యాంటీ సబ్‌మెరైన్ వార్ ఫేర్ షాలో వాటర్ క్రాఫ్ట్ తరగతి నౌకల్లో అర్నాల మొదటిది కావడం విశేషం. కొల్‌కతాలోని మెస్సర్స్ గార్డెన్ రీచ్ షిప్‌బిల్డర్స్ అండ్ ఇంజినీర్స్ ద్వారా మెస్సర్స్ ఎల్ అండ్ టి షిప్‌బిల్డర్స్‌తో పిపిపి పద్ధతిన దీన్ని రూపొందించారు. మే 8న నావికాదళానికి అప్పగించారు. ఈ యుద్ధనౌక 80 శాతం కంటే ఎక్కువ స్వదేశీ మిగతా 2లో..

పెన్షనర్ల సమస్యలు పరిష్కరించాలి

▶ వార్త 4లో..

ఘనంగా గంగాదేవి మహోత్సవం

▶ వార్త 2లో..

బెట్టింగ్ కేసులో 13 మంది అరెస్ట్

ప్రజాశక్తి - ఎంవిపి.కాలనీ : బెట్టింగ్‌కు పాల్పడున్న 13 మంది ముఠా సభ్యులను విశాఖ పోలీసులు అరెస్టు చేశారు. ఈ కేసు వివరాలను నగర పోలీస్ కమిషనర్ డాక్టర్ శంఖబ్రత బాగ్చి మంగళవారం సాయంత్రం వెల్లడించారు. ఆయన కథనం మేరకు తక్కువ పెట్టుబడితో ఎక్కువ లాభాలు వస్తాయని బెట్టింగ్ ముఠా సభ్యులు అమాయకులను నమ్మిస్తున్నారు. వారి దగ్గర ఉన్న డబ్బు ఖాళీ చేసే బెట్టింగ్ వెబ్‌సైట్లను అలవాటు చేస్తున్నారు. ఈ విషయం తెలిసిన సైబర్ క్రైమ్ పోలీసులు కొంతకాలంగా క్రికెట్ బెట్టింగ్ నిర్వహిస్తున్న వారిపై ప్రత్యేక నిఘా పెట్టారు. మ్యూల్ బ్యాంకు అకౌంట్స్ నిర్వహిస్తున్న అనకాపల్లి జిల్లా కశింకోటకు చెందిన ఒక వ్యక్తిపై దృష్టి మిగతా 2లో..

వార్త 5లో..



అనకాపల్లిలో ఇజ్రాయిల్ యుద్ధోన్మాదాన్ని ఖండిస్తూ నిరసన తెలుపుతున్న వామపక్ష పార్టీల నాయకులు

ఇజ్రాయిల్ యుద్ధోన్మాదాన్ని ఖండించండి

పాలస్తీనా సంఘీభావ ర్యాలీల్లో వామపక్షాల పిలుపు

శ్రద్ధాంజలి



కీ॥శే॥ మదపాడ బంగారయ్య గారు
జననం: 01-01-1976 మరణం: 29-05-2025

పెద్దకర్మ : 18-06-2025, బుధవారం
గండిగుండం గ్రామంలో ఆనందపురం మండలం మా స్వగృహం నందు జరుపబడును.



కీ॥శే॥ మదపాడ అచ్చిబాబు గారు
జననం: 01-01-1955 మరణం: 28-05-2025

భార్య : అన్నపూర్ణ

భార్య : బాబోజమ్మ

మహేష్ Working in WNS Company, VSP
రాజేష్ (MCA), Working in Software Health Care Company, HYD

మీరు మాపై చూపిన ప్రేమ, ఆప్యాయతలు, మా భవిష్యత్తును
నిర్మించిన మీ కృషి మా మనస్సులో ఎప్పటికీ నిలిచే ఉంటాయి.
కుటుంబ ఉన్నతికై అహర్నిశలు శ్రమించి,
మా భవితకు బంగారు బాటలు వేసి
అకాల మరణంతో అనంతలోకాలకు వెళ్ళిన
మీ పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతున్ని ప్రార్థిస్తూ...

అన్నదమ్ములు
చల్లయ్య (లేటు) - కొండమ్మ
చిన్నబంగారయ్య (లేటు)
అప్పలనాయుడు (లేటు) - అప్పలకొండ
రాము - దేవుడమ్మ
కన్నారావు - అప్పలనర్సమ్మ
దేముడు - లక్ష్మి
సోంబాబు - ఈశ్వరమ్మ

చెల్లెళ్లు పైడమ్మ,
ముత్యాలమ్మ - సోమునాయుడు
నూకాలమ్మ - వెంకటస్వామి (లేటు)

కుమారులు :	కోడళ్లు :	మనుమలు	మనుమరాళ్లు
శ్రీను	రేవతి దేవి	వంశీ	దివ్యభారతి
అప్పలరాజు	నాగమణి	భరత్	వాత్సల్య
దుర్గారావు	దేవి	మహేష్	రాజేష్
ప్రసాద్	ఆదిలక్ష్మి	కృష్ణమోహన్	ప్రవీణ్

ఈశ్వరరావు - పద్మావతి
సాయిచంద్, హేమలత

తమ్ముళ్ళు, చెల్లెళ్ళు మరియు
కుటుంబసభ్యులు

గండిగుండం గ్రామం, ఆనందపురం మండలం, విశాఖ జిల్లా.

మొదటి పేజీ తరువాయి..

ఉన్నతాధికారులంతా విశాఖలోనే..!

వైద్య ఆరోగ్య శాఖ అధికారులు, డిప్యూటీ కలెక్టర్లు విశాఖకు తరలివచ్చారు. యోగా డే పూర్తయ్యేంతవరకూ వారికి ఇక్కడే విధులను ప్రభుత్వం కేటాయించింది. గ్రామీణ, ఏజెన్సీ ప్రాంత ప్రజలందరినీ ఇందులో భాగస్వామ్యం చేసే దిశగా భారీ ఎత్తున ఆర్టీసీ బస్సులు, ప్రైవేట్ వాహనాలను రాష్ట్ర ప్రభుత్వం వినియోగిస్తోంది. ఈ నెల 20 రాత్రి నాటికే బస్సులన్నీ జనాలతో పాటు విశాఖకు రానున్నాయి.

నేడు భారత నావికాదళంలోకి అర్నాల

పరిజ్ఞానంతో రూపుదిద్దుకుందని అధికారులు చెబుతున్నారు. భారత్ ఎలక్ట్రానిక్స్ లిమిటెడ్, ఎల్ అండ్ టీ, మహీంద్రా, డిఫెన్స్, ఎంఇఐఎల్ వంటి ప్రముఖ భారతీయ సంస్థల నుండి అధునాతన వ్యవస్థలను అనుసంధానించామని, ఈ ప్రాజెక్టులో 55కి పైగా సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమలు కలిసి పనిచేశాయని తెలిపారు. వివిధ రకాల కార్యకలాపాల కోసం ఈ నౌక తోడ్పడనుందన్నారు. సబ్‌సర్ఫేస్ సర్వైలెన్స్, సెర్చ్, రెస్క్యూ మిషన్స్, ఇంటెన్సిటీ మారిటైమ్ ఆపరేషన్‌లను నిర్వహించడానికి దీన్ని నిర్మించినట్టు పేర్కొన్నారు. 1490 టన్నులకుపైగా బరువు, 77.6 మీటర్ల పొడవును ఈ యుద్ధనౌక కలిగి ఉందని, డీజిల్ ఇంజిన్, వాటర్‌జెట్ కలయిక ద్వారా నడపబడే అతిపెద్ద భారతీయ నావికా యుద్ధనౌక అని పేర్కొన్నారు. ఇది తీరప్రాంత రక్షణను బలోపేతం చేయనుందని తెలిపారు. కీలకమైన హిందూ మహాసముద్ర ప్రాంతంలో శక్తివంతమైనదిగా పనిచేయనుందన్నారు. మహారాష్ట్రలోని వాసాయిలోగల చారిత్రాత్మక అర్నాల కోట పేరును ఈ నౌకకు పెట్టినట్టు తెలిపారు.

బెట్టింగ్ కేసులో 13 మంది అరెస్ట్

పెట్టారు. సాంకేతిక పరిజ్ఞానంతో పట్టుకున్నారు. అతని నుంచి కీలక సమాచారం రాబట్టారు. సదరు ముద్దాయి మ్యూల్ బ్యాంక్ ఖాతాలను సరఫరా చేస్తున్నాడు. ప్రధాన ముద్దాయి పర్యవేక్షణలో ఇదంతా కొనసాగిస్తున్నాడు. దీనిపైన నగర పోలీసులు మరింత కూపీ లాగారు. వివిధ కోణాల్లో దర్యాప్తు చేసి ఆధునిక సాంకేతిక సహాయంతో బెట్టింగ్ కార్యకలాపాలు బెంగళూరు వేదికగా సాగుతున్నట్టు గుర్తించారు. బిలేకహళ్లి, బెంగళూరులో ఉన్న ఒక డెన్‌ను గుర్తించారు. దానిపై దాడి చేసి అక్కడున్న 13 మంది నిందితులను అరెస్టు చేశారు. వారికి విశాఖపట్నం తీసుకొచ్చి రిమాండ్‌కు పంపించారు. బెట్టింగ్ కార్యకలాపాల కోసం ఉపయోగిస్తున్న 45 సెల్‌ఫోన్లు, 130 బ్యాంక్ బుక్స్, 4 ల్యాప్ టాప్‌లు, 33 ఎటిఎం కార్డులు, 2 కౌంటింగ్ యంత్రాలను సీజ్ చేశారు. నిందితులంతా వివిధ రాష్ట్రాలకు చెందినవారు. వారు ఇతరులతో ఆన్లైన్ ద్వారా పరిచయం ఏర్పరుచుకుని మోసాలకు పాల్పడుతున్నారు. మ్యూల్ బ్యాంక్ అకౌంట్లను కొరియర్ ద్వారా సేకరించి వాటిని ఆన్లైన్ బెట్టింగ్ కార్యకలాపాలకు ఉపయోగిస్తూ అమాయకులైన వారిని బెట్టింగ్ ఊబిలోకి లాగి అప్పులపాలు చేస్తున్నారు. ఈ కేసుపై మరింత లోతుగా దర్యాప్తు సాగిస్తున్నట్టు సిపి తెలిపారు.

స్టీల్‌ప్లాంట్‌ను ప్రైవేటీకరించడం లేదని ప్రకటించాలి

ప్రజాశక్తి - విశాఖ కలెక్టరేట్ : ప్రపంచ యోగా దినోత్సవం సందర్భంగా ఈ నెల 21న విశాఖపట్నం విచ్చేస్తున్న ప్రధానమంత్రి నరేంద్ర మోడీ విశాఖపట్నం స్టీల్‌ప్లాంట్‌ను ప్రైవేటీకరించబోమని, ప్రభుత్వ రంగంలోనే కొనసాగిస్తామని, సొంత గనులు కేటాయిస్తామని ప్రకటించాలని సిఐటియు విశాఖ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్‌కెఎస్‌వి.కుమార్ డిమాండ్ చేశారు. ఈ మేరకు మంగళవారం ఒక ప్రకటన విడుదల చేశారు. పై రకంగా ప్రధాని చేత చంద్రబాబు, పవన్ కల్యాణ్ ప్రకటింపజేసేందుకు చొరవ చూపాలని కోరారు. 1585 రోజుల పైబడి స్టీల్‌ప్లాంట్ రక్షణ కోసం ప్రజలు, కార్మికులు ఉద్యమిస్తున్న విషయాన్ని గుర్తుచేశారు.

కెజిహెచ్ ఆర్ఎంఒ మెహర్ బదిలీ

ప్రజాశక్తి - విశాఖ కలెక్టరేట్ : కెజిహెచ్ డిప్యూటీ సివిల్ సర్జన్, ఆర్ఎంఒ డాక్టర్ మెహర్ కాకినాడ జిజిహెచ్‌కు బదిలీ అయ్యారు. ఈ మేరకు డైరెక్టర్ ఆఫ్ మెడికల్ నుంచి ఉత్తర్వులు వచ్చాయి. కెజిహెచ్‌లో 17 ఏళ్ల తర్వాత తొలిసారి ఆయనకు స్థాన చలనం కలిగింది. అయితే ఆయన స్థానంలో ఎవరినీ కెజిహెచ్‌కు కేటాయించలేదు.

ఆర్‌వి టూర్స్ అండ్ ట్రావెల్స్ సేవలు విస్తృతం

ప్రజాశక్తి - ఎంవిపి కాలనీ : భారతదేశంలోనే ప్రఖ్యాత ట్రావెల్ సంస్థల్లో ఒకటైన ఆర్‌విటూర్స్ అండ్ ట్రావెల్స్ ప్రైవేట్ లిమిటెడ్ తమ సంస్థ సేవలను విస్తరింపజేసే ప్రక్రియలో భాగంగా డాబాగార్డెన్స్‌లో చెన్నై షాపింగ్ మాల్ ఎదురుగా తమ నూతన కార్యాలయాన్ని ప్రారంభించింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సంస్థ వ్యవస్థాపక చైర్మన్ ఆర్.వి.రమణ హాజరై కార్యాలయాన్ని ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ తమ సంస్థ ఇప్పటికే హైదరాబాద్, బెంగళూరు, విజయవాడ, తిరుపతి, కరీంనగర్, ఖమ్మం, కర్నూలు, వరంగల్, ఒంగోలు, రాజమండ్రి, భీమవరం, వారణాసిలో శాఖలు కలిగి ఉందని, తమ సేవలను విశాఖ జిల్లా ప్రజలకు అందుబాటులోకి తెచ్చేందుకు ఈ నూతన కార్యాలయాన్ని ప్రారంభించామని తెలిపారు. తమ సంస్థ ద్వారా కాశి, అయోధ్య, చార్ధామ్, అమర్నాథ్, ముక్తినాథ్, మానస సరోవర్, వంటి అనేక దేశీయ యాత్రల తో పాటు యూరప్, లండన్, దుబాయ్, సింగపూర్, మలేషియా, బాలి బ్యాంకాక్, పట్టాయా వంటి దాదాపు 100కు పైగా దేశ, విదేశీ యాత్రలపై భారీ డిస్కౌంట్‌లు అందిస్తున్నామని ఆయన తెలిపారు.

ఘనంగా గంగాదేవి మహోత్సవం


గంగమ్మ పూజల్లో మత్స్యకారులు

ప్రజాశక్తి - విశాఖ కలెక్టరేట్ : గంగాదేవి పండగను మంగళవారం మత్స్యకారులు ఘనంగా నిర్వహించారు. ప్రతిఏటా చేపలవేట మొదలైన తరువాత వచ్చే మంగళవారం దీనిని నిర్వహిస్తారు. ఫిషింగ్ హార్బర్‌లోని గంగాదేవి ఆలయం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి, మొక్కులు తీర్చుకున్నారు. అనంతరం పసుపు, కలశాలతో మహిళలు పెద్దఎత్తున సముద్రం వద్దకు చేరుకుని సముద్రంలో గంగాదేవిని నిమజ్జనం చేశారు. కార్యక్రమంలో ఎపి బోటు ఆపరేటర్స్ అసోసియేషన్ గౌరవాధ్యక్షులు పి.సింహప్పారావు, అధ్యక్షులు ఎం.లక్ష్మణరావు, మహిళా ప్రతినిధులు ఎం.సోమాలమ్మ, తదితరులు పాల్గొన్నారు.

25న డివిజన్ స్థాయి పెన్షన్ అదాలత్

ప్రజాశక్తి - విశాఖ కలెక్టరేట్ : విశాఖపట్నం-1లోని సీనియర్ సూపరింటెండెంట్ ఆఫ్ పోస్టాఫీస్ ప్రాంగణంలో ఈ నెల 25న మధ్యాహ్నం 3 గంటలకు పెన్షన్ అదాలత్ నిర్వహించనున్నట్లు డివిజన్ పోస్టల్ సీనియర్ సూపరింటెండెంట్ కార్యాలయం నుండి ఒక ప్రకటన విడుదల చేశారు. విశాఖపట్నం డివిజన్‌కు సంబంధించిన పెన్షన్ విషయాలకు సంబంధించి ఏవైనా ఫిర్యాదులను ఈ నెల 23న లేదా అంతకుముందు చేరుకునేలా సీనియర్ సూపరింటెండెంట్ ఆఫ్ పోస్టాఫీస్, విశాఖపట్నం డివిజన్, విశాఖపట్నం-1 కు పంపవచ్చన్నారు. ఆ తర్వాత వచ్చే ఫిర్యాదులు స్వీకరించబోమని తెలిపారు.

అందుబాటులోకి రైపెనింగ్ ఛాంబర్

ప్రజాశక్తి - ఎంవిపి కాలనీ : మార్కెటింగ్ శాఖ ఉన్నతాధికారులు, విశాఖ జిల్లా జాయింట్ కలెక్టర్ ఆదేశాల మేరకు తమ రైతుబజార్లోని పండ్లను మగ్గబెట్టే గోదాం రైపెనింగ్ ఛాంబర్‌ను మరమ్మతులు చేసి రైతులకు అందుబాటులోకి తీసుకువచ్చామని ఎంవిపి కాలని రైతుబజార్ ఎస్టేట్ ఆఫీసర్ వరహాలు మంగళవారం తెలిపారు. మంగళవారం దీనిలో 14 టన్నుల బరువు గల రిలయన్స్ అరటి పండ్లను మగ్గపెడుతున్నారన్నారు. ఈ అరటి పండ్లు ఇథిలిన్ గ్యాస్ ద్వారా మగ్గ పెట్టడం జరుగుతుందన్నారు. ఇథిలిన్ గ్యాస్‌తో మగ్గ బెట్టిన పండ్లు తినడం వల్ల ఎటువంటి అనారోగ్య సమస్యలు రావని తెలియజేశారు.

విద్యా కిట్లు పంపిణీ

ప్రజాశక్తి - ఎంవిపి కాలనీ : ఎంవిపి కాలనీ జివిఎంసి 18వ వార్డులో ప్రాథమిక పాఠశాలలో మంగళవారం స్థానిక కార్పొరేటర్ మంగవేణి పోలరావుచే విద్యార్థులకు స్కూల్‌కిట్, బ్యాగు, పుస్తకాలు, యూనిఫామ్‌లు విద్యార్థులకు అందజేశారు. సుమారు 164 మంది విద్యార్థులకు పాఠశాల కిట్టు అందించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు రవిసిద్ధార్థ మాట్లాడుతూ పాఠశాల సర్వతోముఖాభివృద్ధికి ప్రభుత్వం పూర్తిగా వసతులు కల్పిస్తుందని తల్లిదండ్రులు పౌరసమాజం, ప్రభుత్వ పాఠశాల అభివృద్ధికి సహకరించాలని కోరారు. నూతన విద్యా సంవత్సరంలో పాఠశాల అభివృద్ధి దిశగా ముందుకు సాగుతామని తెలియజేశారు. ఉపాధ్యాయురాలు నళిని శ్రీ, శ్రావణి, పుణ్యవతి ,రవి శంకర్ పాల్గొన్నారు .

వైసిపి ప్రచార విభాగం అధ్యక్షునిగా నాగేంద్ర

ప్రజాశక్తి - ఎంవిపి.కాలనీ : వైసిపి ప్రచార విభాగం జిల్లా అధ్యక్షునిగా జీలకర్ర నాగేంద్ర నియమితులయ్యారు. ఈ మేరకు పార్టీ కేంద్ర కార్యాలయం ఉత్తర్వులు జారీ చేసింది. తనపై నమ్మకంతో ప్రచార విభాగం జిల్లా అధ్యక్షునిగా నియమించిన మాజీ ముఖ్యమంత్రి, పార్టీ జాతీయ అధ్యక్షులు వైయస్ జగన్మోహన్‌రెడ్డి, శాసనమండలి ప్రతిపక్షనేత బొత్స సత్యనారాయణ, రీజినల్ కోఆర్డినేటర్ కురసాల కన్నబాబు, జిల్లా అధ్యక్షులు కెకె.రాజు, శాసనమండలి సభ్యురాలు వరుదు కళ్యాణి, మాజీ శాసనసభ్యులు తిప్పల నాగిరెడ్డి, గాజువాక నియోజకవర్గం సమన్వయకర్త తిప్పల దేవన్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేశారు. నాగేంద్ర 2007 నుండి 2010 వరకు ఎన్.ఎస్.యూ.ఐ జిల్లా ప్రధాన కార్యదర్శిగా పని చేశారు.

IN THE HONOURABLE COURT OF THE MOTOR ACCIDENTS CLAIMS TRIBUNAL - CUM - V ADDITIONAL DISTRICT JUDGE (WOMEN COURT), VIZIANAGARAM
M.O.P. No.235/2025

Between:-
Neelapu Yernibabu ......Petitioner
And:-
Boddu Shivaji and Others....Respondents

R-2 Bugata Revathi, D/o Bugata Ramakrishna, aged 25 years, Hindu, Owner of Scooty B.No.AP/40/ES/6407, resident of Flat No.202, Satya Sai Heights, Sirigudi Nagar, Yendada, Visakhapatnam.

NOTICE

Please take notice that the above O.P., stands posted to **10-07-2025** for notice to the 2nd respondent. You should appear in person or through an advocate at **10-30 AM** on the above said date in the above court. If you not to appear on the said date the above matter will be decided exparte.

P.A.N. Raju
Advocate for the petitioner,
Vizianagaram

IN THE COURT OF THE HON'BLE SENIOR CIVIL JUDGE PITHAPURAM.
EP No. 21/23 in OS NO. 438/2008

Between:
Surla Gangunaidu. **DHR/Plaintiff**
And
1. Annamreddy Venkata Ramana, S/o Gangaraju, Aged 55 years, K. O. Mallavaram, Tuni Mandal. - **4th Jdr / Defendant.**
2. Petla Veerraju, W/o Appala Naidu, aged 65 years, Dharmasagaram village, Narsipatnam mandal. - **6th Jdr / Defendant.**
3. Yeka Ammaji, W/o Raju, aged 45 years, K. O. Mallavaram, Tuni Mandal. **7th Jdr/Defendant.**
4. Annamreddy Ammanna, W/o late. Appalanaidu, aged 56 years housewife, K. O. Mallavaram village, Tuni mandal. - **8th Jdr / Defendant.**
5. Annamreddy Varalakhsmi, W/o late. Satyanarayana, Aged 56 years, housewife, Dharmasagaram, Narsipatnam mandal.- **11th Jdr/Defendant.**
6. Annamreddy Surya Chandra Raghu Ram, S/o late. Satyanarayana, aged 30 years, Dharmasagaram village, Narsipatnam mandal. **12th Jdr/Defendant.**
7. Petla Vijayalakshmi, W/o Satti Babu and D/o late. Satyanarayana, aged 37 years, Dharmasagaram Village, Narsipatnam mandal. **13th Jdr / Defendant.**

పై నెంబరు అమలు పిటిషన్ యందు కోర్టు ద్వారా పంపిన సేల్ నోటీసులను యిందలి Jdrs /Defendants తీసుకొనకుండా తప్పించు కొనుచున్నందున 25-06-2025 తేది ఉదయం గం॥10-30 ని॥లకు శ్రీ కోర్టువారి యెదుట వ్యక్తి గతంగాను కాని ప్లీడరుగారి ద్వారా గాని హాజరుకావలెను.అట్లు కానియెడల Jdrs /Defendants పరోక్షంలో కేసు నిర్ణయింపబడును

(శ్రీ కోర్టువారి ఉత్తర్వుల ప్రకారం ఇచ్చిన బహిరంగ ప్రకటన)
జి.డి.ప్రసన్న కుమార్
అడ్వకేట్, పిఠాపురం
సెల్‌నెం.9395389211

పబ్లిక్ నోటీసు
ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ కో ఆపరేటివ్ క్రెడిట్ సొసైటీ లిమిటెడ్.,
(ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ సంక్షేమసంస్థ యొక్క అనుబంధ సంస్థ)
రి.నెం., ABC - CS/006/2015

H .O.: ABCCS Endowments Commissionerate Complex, Gollapudi, Vijayawada-521225, Ph: 0866-6650307
BO: ABC-CS, Flat No. F1, HSR Enclave, Opp. Union Bank of India, Main Road, Akkayyapalem, Visakhapatnam - 530016. Ph: 0891 - 2561655

ఈ ప్రకటనలోని వారి తాలుకు దిగువ ఉదహరించిన స్థిరాస్తిని సొసైటీ నందు తనఖా పెట్టి అప్పు పొందుటకు దరఖాస్తు చేసియున్నారు. సదరు స్థిరాస్తి తనఖా పై, సొసైటీ వారు మంజూరు చేయబోవు అప్పు విషయమై ఎవరికైనను ఎట్టి అభ్యంతరములు ఉన్న ఎడల ఈ ప్రకటన తేది నుండి 7 రోజులలోపుగా లిఖిత పూర్వకముగా అభ్యంతరములను రిజిస్టర్ పోస్ట్ విత్ ఎక్నాలెడ్జ్‌మెంట్ ద్వారా మా సొసైటీ కు తెలియపరచవలసినదిగా కోరుతున్నాము.

Sl.No.	Applicant Name & Present Residence Address	Description of the Property
1	Smt. PUDIPEDDI VENKATA RAMA LAKSHMI, GL No: 94160-A W/o.Sri Pudipeddi Nageswara Rao. Cell: 7032491750 8500366290/7036841780	The property in an extent of 291.27 Sq. Yards, of house site along with RCC roofed ground floor residential building therein, in Survey. No.203/10, Door No: 20-53, Block.No.16, Ward.No.16, Asst. No.2878, Near Bharath Gas Godown, Teacher's Colony, Madugula Village & Mandal, Anakapalli District -531027. Value Rs.26.83.Lakhs

Visakhapatnam
Dt. 17-06-2025
Branch Manager,
SRINIVASA RAO TATA 9281029463/9848141269

గ్రామపంచాయతీ కార్యాలయం-వెన్నెలపాలెం
పరవాడ మండలం అనకాపల్లి జిల్లా.

టెండరు ప్రకటన
(రెండవ పిలుపు)

అనకాపల్లి జిల్లా, పరవాడ మండలం, వెన్నెలపాలెం గ్రామ పంచాయితీలో పారిశుధ్య పనులు చేయడానికి ముగ్గురు (3) మనుషులను సరఫరా చేయడానికి షార్ట్ టెండర్ నోటీస్ జారీ చేయడమయినది. సీల్డ్ టెండర్లు కోరబడుచున్నవి సదరు టెండర్ల తేదీ 24.06.2025 ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం 1.00గంట వరకు స్వీకరించబడును, అదే రోజు మధ్యాహ్నం. 2 గంటలకు టెండర్ల దారులు సమక్షమున టెండర్లు తెరవబడును టెండర్లు పాల్గొన్న వారు షెడ్యూల్ ప్రకారము డిపాజిట్ 1000/- చెల్లించి రసీదు పొందవలెను, గతంలో పంచాయతీ వారు యిస్తున్న జీతభత్యాలు అనుగుణంగా టెండర్ దాఖలు చేయవలెను,తక్కువ కోట్ చేసిన టెండర్ల దారులు వేసిన రేట్లకు పని చేస్తామని 100/- స్టాంప్ పేపర్ పై నోటరి చేసి పంచాయితీ వారికి సమర్పించవలెను మరియు శ్రీ అనకాపల్లి జిల్లా కలెక్టర్ గారి అనుమతి ఉత్తర్వులకు లోబడి జీతభత్యాలు ఇవ్వబడును. టెండర్ దాఖలు చేసి పనిని విస్మరించిన యడల మీ పై చెట్ట పరమైన చర్యలు తీసుకొనబడును. మిగిలిన విషయంలు నిభందనలు, ఆఫీసు పనిలే వేళలో పంచాయితీ కార్యదర్శిని అడిగి తెలుసుకోవలెను.

ఇట్లు..
పంచాయతీ కార్యదర్శి, గ్రామ పంచాయతీ కార్యాలయం
వెన్నెలపాలెం, పరవాడ మండలం, అనకాపల్లి జిల్లా.

శిథిలావస్థలో కల్యాణ మండపం

కొత్త భవనం నిర్మించాలని స్థానికుల విజ్ఞప్తి

ప్రజాశక్తి -ఆనందపురం : ఆనందపురం మండలం గండిగుండం గ్రామంలోని కల్యాణ మండపం శిథిలావస్థకు చేరుకుంది. ఈ భవనంలో శుభకార్యాలు నిర్వహించేందుకు వీలులేని పరిస్థితి నెలకొంది. నూతన కల్యాణ మండపం నిర్మాణానికి ప్రభుత్వం తక్షణమే చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు. ఈ కల్యాణ మండపాన్ని 2008లో అప్పటి ఎమ్మెల్యే కర్రి సీతారాం, సర్పంచ్ పెంటకోట అప్పలనాయుడు, ఎంపిటిసి సభ్యులు జి.సోంబాబు ఆధ్వర్యాన రూ.8.80 లక్షల జిల్లా పరిషత్ నిధులతో నిర్మించారు. అప్పట్లో మంచినీటి బోరు కూడా ఏర్పాటు చేసి వివాహాలు, ఇతర శుభకార్యాలు చేసుకునేలా సిద్ధం చేశారు.

ప్రస్తుతం భవనం పూర్తిగా శిథిలమై, పైకప్పు పెచ్చులూడే స్థితికి చేరుకుంది. 25 సెంట్ల స్థలంలో కల్యాణ మండపం, రాముల వారి కోవెల, మినరల్ వాటర్ ప్లాంట్ ఉన్నాయి. ఇందులో సుమారు 8 సెంట్ల స్థలంలో కళ్యాణ మండపం ఉంది. ఈ భవనం పూర్తిగా శిథిలమైంది. గ్రామంలో సుమారు 800 కుటుంబాలు జీవనం సాగిస్తున్నా, శుభకార్యాల కోసం తగిన వేదిక లేకపోవడంతో ఇబ్బందులు పడుతున్నారు. ప్రస్తుతం కేవలం మంచినీటి బోరును మాత్రమే ఉపయోగిస్తున్నారు.

30 సంవత్సరాల క్రితం నిర్మించిన రాముల వారి కోవెల కూడా శిథిలమవుతున్నట్టు గ్రామస్థులు చెప్పారు. విశాఖపట్నం కనకమహాలక్ష్మి దేవస్థానం ప్రతినెలా రూ.5 వేలును ధూపదీప నైవేధ్యాల నిమిత్తం అందిస్తున్నప్పటికీ, ఆలయ మరమ్మతులు చేయాల్సిన అవసరం ఉంది.

కల్యాణ మండపం నూతన భవన నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని, శుభకార్యాల వేదికను తిరిగి అందుబాటులోకి తేవాలని గ్రామస్తులు కోరుతున్నారు. ఆలయానికి మరమ్మతులు చేసి అభివృద్ధికి చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

పాఠశాలలు విలీనం చేయొద్దని వినతి

ప్రజాశక్తి -పద్మనాభం : మండలంలోని పద్మనాభం పంచాయతీ పరిధిలో ఉన్న ఇసకలపాలెం గ్రామానికి చెందిన ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలను విలీనం చేయకూడదని ఆ గ్రామానికి చెందిన విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామ నాయకులు పద్మనాభం ఎంపిడిఒ ఎం.విజయ్‌కుమార్‌కు మంగళవారం వినతిపత్రం అందజేశారు. తమ గ్రామం నుండి పద్మనాభం గ్రామానికి పిల్లలు చేరుకోవడానికి కిలోమీటర్ల దూరం ఉందని, ఈ మధ్యలో సింహాచలం నుండి విజయనగరం పోవు రహదారి ఉండడంతో దాన్ని దాటి పాఠశాలకు విద్యార్థులు వెళ్లాల్సి ఉంటుందని వివరించారు. చిన్న వయసులో అంత అవగాహన లేని పిల్లలు ఆ రోడ్డుపై ప్రయాణం చేస్తే ప్రమాదాలు జరిగే అవకాశాలున్నాయని ఆవేదన వ్యక్తంచేశారు. దీన్ని దృష్టిలో ఉంచుకొని అధికారులు తగు న్యాయం చేయాలని కోరారు.

గీతం సైన్స్ కోర్సులలో అడ్మిషన్లు

ప్రజాశక్తి-మధురవాడ : గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం స్కూల్ ఆఫ్ సైన్స్ ద్వారా నిర్వహిస్తున్న బిఎస్సీ, ఎమ్మెస్సీ కోర్సులలో ప్రవేశానికి ఈ నెల 22వ తేదీన జరిగే గీతం అడ్మిషన్ టెస్ట్ (గ్యాట్-2025) ద్వారా ప్రవేశాలు నిర్వహిస్తున్నట్లు గీతం స్కూల్ ఆఫ్ సైన్స్ ప్రిన్సిపల్ ప్రొఫెసర్ కె.వేదవతి తెలిపారు. గీతం స్కూల్ ఆఫ్ సైన్స్ ద్వారా బయోకెమిస్ట్రీ, బయోటెక్నాలజీ, కెమిస్ట్రీ, ఎలక్ట్రానిక్స్, కంప్యూటర్ సైన్స్ విత్ కాగ్నిటివ్ సిస్టమ్స్, మైక్రోబయాలజీ, ఫిజిక్స్, మేథ్స్, స్టాటిస్టిక్స్, ఫుడ్‌సైన్స్ అండ్ టెక్నాలజీ, ఎన్విరాన్‌మెంటల్ సైన్స్‌లలో నాలుగేళ్ల బిఎస్సీ (ఆనర్స్) కోర్సులు, మూడేళ్ల బిసిఎ కోర్సు నిర్వహిస్తున్నామని తెలిపారు. అప్లైడ్ మేథ్స్, బయోకెమిస్ట్రీ అండ్ మాలిక్యులర్ బయాలజీ, డేటా సైన్స్, బయోకెమిస్ట్రీ, బయోటెక్నాలజీ, కెమిస్ట్రీ, ఎలక్ట్రానిక్స్, మైక్రోబయాలజీ, ఫిజిక్స్, స్టాటిస్టిక్స్, ఫుడ్‌సైన్స్ అండ్ టెక్నాలజీ, ఎన్విరాన్‌మెంటల్ సైన్స్‌లలో రెండేళ్ల ఎమ్మెస్సీ కోర్సులను నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. వీటితో పాటు మాస్టర్ ఆఫ్ కంప్యూటర్ అప్లికేషన్స్ (ఎంసిఎ) కోర్సు నిర్వహిస్తున్నామని తెలిపారు. పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా బిఎస్సీ, ఎమ్మెస్సీ కోర్సులను నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కోర్సులలో ప్రవేశానికి జున్ 19వ తేదీలోగా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. గ్యాట్ ప్రవేశ పరీక్షకు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోదలచిన వారు పూర్తి వివరాల కోసం గీతం వెబ్‌సైట్ www.gitam.eduను సంప్రదించాలని సూచించారు.

ప్రకృతి వ్యవసాయానికి అంకితభావం ఉండాలి



ప్రకృతి వ్యవసాయాన్ని పరిశీలిస్తున్న వ్యవసాయ రీజనల్ అధికారి ప్రకాష్

ప్రజాశక్తి -పద్మనాభం : ప్రకృతి వ్యవసాయం చేయాలంటే రైతులకు అంకితభావం ఉండాలని ప్రకృతి వ్యవసాయ రీజనల్ అధికారి ప్రకాష్ అన్నారు. మండలంలోని కొరాడ గ్రామంలో ప్రకృతి వ్యవసాయ రైతు కొరాడ కాంతారావు పొలంలో ప్రీ-మాన్సూన్ డ్రై సోయింగ్‌ను మంగళవారం ఆయన పరిశీలించారు. ఇందులో 22 రకాల పంటల మొలకలను ఆయన పరిశీలించారు. పూర్వ వర్షాకాలంలో తన పొలంలో ప్రీ-మాన్సూన్ డ్రై సోయింగ్‌ను రైతు నిర్వహించారు. ఈ ప్రక్రియలో ఆయన 22 రకాల వివిధ పంటల విత్తనాలను పొలంలో విత్తారు. వర్షాకాలం ప్రారంభానికి ముందే సాగు చేపట్టడం ద్వారా నీటి పొదుపు, నేల ఆరోగ్యం, విత్తన శక్తి పెంపు వంటి అనేక ప్రయోజనాలను సాధించే దిశగా ఆయన ముందడుగు వేశారు. ఈ వ్యవసాయ కార్యకలాపాన్ని రిజినల్ ఆఫీసర్ ప్రకాష్ స్వయంగా సందర్శించారు. మొలకలు విజయవంతంగా ఎదుగుతున్న విధానాన్ని ఆయన సమీక్షించి, కాంతారావు ప్రయత్నాన్ని అభినందించారు. డ్రై సోయింగ్ పద్ధతిలో ధాన్యాలు, పప్పులు, ఆకుకూరలు, నూనె విత్తనాలు, కూరగాయలు వంటి 22 రకాల పంటలు ఒకేసారి విత్తడం ప్రకృతి వ్యవసాయంలో బహుళ పంటల సాగు నమూనాగా నిలిచిందని ఆయన పేర్కొన్నారు. ప్రతి ఇంటికీ ఆహార భద్రత కల్పించే దిశగా ఆయన అనుసరిస్తున్న వ్యవసాయ విధానం ఇతర రైతులకు ఆదర్శంగా మారుతోందని చెప్పారు. నీటి ఆదా, పెట్టుబడి తగ్గింపు, మన్నికైన పంటల సాగు వంటి అంశాల్లో ఈ మోడల్ ముందంజలో ఉందని ప్రకాష్ పేర్కొన్నారు.

అంతర్జాతీయ కరాటే పోటీలకు ఎంపిక



వివరాలను వెల్లడిస్తున్న రమణమూర్తి

ప్రజాశక్తి -మధురవాడ : నేషనల్ షాటోకాన్ కరాటే అసోసియేషన్ ఆఫ్ ఇండియా తరపున అంతర్జాతీయ కరాటే పోటీల్లో పాల్గొనేందుకు భారత్ తరపున ఆరుగురు క్రీడాకారులు ఎంపికయ్యారని ఏపీ ప్రధాన శిక్షకులు (సెన్సై) పివి.రమణమూర్తి తెలిపారు. మధురవాడలోని ఎన్ఎస్‌కెఎ శిక్షణ కేంద్రంలో మంగళవారం ఏర్పాటుచేసిన విలేకర్ల సమావేశం వివరాలను వెల్లడించారు. ఎంపికైన వారిలో జిల్లాకు చెందిన పి.ఎం.దినేష్ (21 సంవత్సరాలు పైబడిన విభాగం, కుమిటి-75 కేజీలు), కె.కేశవ (సీనియర్ ఓపెన్ విభాగం కాటా), పివి.గోవింధన్సాయి (సీనియర్ ఓపెన్ విభాగం కాటా), సిహెచ్ కిషన్సాయి (15 సంవత్సరాలు పైబడిన విభాగంలో కాటా, కుమిటి-63 కేజీలు), నేమాని దియా (11 సంవత్సరాల విభాగం, కుమిటి-40 కేజీలు), మహారాష్ట్ర నాగ్పూరు చెందిన సంజయ్ ఇంగోలే (35 సంవత్సరాలు పైబడిన విభాగంలో కుమిటి, కాటా) ఉన్నారన్నారు. వీరంతా ఈ నెల 19 నుంచి 23వ తేదీ వరకు మలేసియా రాజధాని కౌలాలంపూర్లో జరగనున్న '24వ మైలో అంతర్జాతీయ కరాటే ఛాంపియన్‌షిప్-2025' పోటీల్లో భారత్ తరపున ప్రతిభను ప్రదర్శిస్తారని తెలిపారు. ఈ సందర్భంగా ఎంపికైన జట్టు సభ్యులకు ఎన్ఎస్‌కెఎఐ చీఫ్ షిహాన్ సంజయ్ ఇంగోల్ శుభాకాంక్షలు తెలిపారు. అన్ని దేశాల నుంచి ఎంతో ప్రతిభ కల్గిన క్రీడాకారులు పాల్గొనే సంబంధిత పోటీల్లో తగిన ప్రతిభను చాటి పతకాలు సాధించాలని ఆకాంక్షించారు.

ఎమ్మెల్యే గంటాను కలిసిన అదనపు సిడిపిఒ



ఎమ్మెల్యే గంటాను కలిసిన అదనపు సిడిపిఒ సంతోషికుమారి

ప్రజాశక్తి -భీమునిపట్నం : స్థానిక ఐసిడిఎస్ ప్రాజెక్ట్ కార్యాలయంలో అదనపు సిడిపిఒగా ఇటీవల విధుల్లో చేరిన చందక సంతోషి కుమారి మర్యాద పూర్వకంగా స్థానిక ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావును విశాఖ నగరంలోని ఎంవిపి కాలనీలోని ఆయన నివాసంలో మంగళవారం కలిశారు. ఇప్పటికే ఇదే ప్రాజెక్ట్‌లో సిడిపిఒగా శ్రీదేవి వ్యవహరిస్తున్నారు. పరిపాలనసౌలభ్యం కోసం అదనపు సిడిపిఒగా సంతోషి కుమారిని నియమించారు. ఈమె అల్లూరి సీతారామరాజు జిల్లా అనంతగిరి ప్రాజెక్ట్ నుంచి ఇక్కడకు బదిలీపై వచ్చారు.

నేరాలు ఘోరాలు

స్టీల్ ప్లాంట్‌లో కాంట్రాక్టు కార్మికుడు మృతి

ప్రజాశక్తి-ఉక్కునగరం :.విశాఖ స్టీల్‌ప్లాంట్ కోక్ ఓవెన్ బ్యాటరీ 3, సిడిసిపి3లో పైనుంచి జారి పడి కాంట్రాక్టు కార్మికుడు మృతి చెందాడు. కోక్ ఓవెన్ విభాగం సిడిసిపి 3 లో ప్రాంప్ట ఎలక్ట్రికల్ కాంట్రాక్టర్ విల్సన్ వద్ద పనిచేస్తున్న స్కిల్డ్ కార్మికుడు కెవి.రమణ (53) ట్రాన్స్ ఫార్మర్ మార్చడానికి పైకి ఎక్కాడు. 50 మీటర్ల ఎత్తులో పని చేస్తుండగా నిల్చున్న షీటు విరిగి పోవడంతో క్రిందకు జారి పడి పోయాడు. వెంటనే కోక్ ఓవెన్ ఫస్టు ఎయిడ్‌కు, తర్వాత కెజిహెచ్‌కు అతన్ని తరలించారు. అప్పటికే మృతిచెందినట్లు కెజిహెచ్ వైద్యులు నిర్ధారించారు. గాజువాకలో ఏదైనా ఆసుపత్రికి తీసుకెళ్లి మెరుగైన వైద్యం అందించి ఉంటే కార్మికుడు బతికేవాడని, కాంట్రాక్టర్, యాజమాన్యం నిర్లక్ష్యం వల్ల మృతి చెందారని తోటి కార్మికులు ఆరోపిస్తున్నారు. కార్మికునికి ఇద్దరు పిల్లలు ఉన్నారు. గాజువాక డిపో సమీపంలోని నక్కవానిపాలెంలో నివాసముంటున్నాడు.

నష్టపరిహారం చెల్లించాలి

ఉక్కు యాజమాన్యం సరైన భద్రతాచర్యలు పాటించకపోవటం వల్లే ప్రమాదం జరిగిందని, తగు నష్టపరిహారం చెల్లించాలని అఖిలపక్ష కాంట్రాక్టు కార్మిక సంఘాలు డిమాండ్ చేశాయి. కార్మికులను తగ్గించి పనిభారం పెంచటం వల్ల ఇలాంటి ప్రమాదాలు జరుగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా యాజమాన్యం పునరాలోచించి తొలగించిన కార్మికులను వెంటనే విధుల్లోకి తీసుకోవాలని కోరారు. నాయకులు నమ్మి రమణ, సోంబాబు, నగేష్, ఉరుకుటి అప్పారావు, నాగరాజు తదితరులు మాట్లాడుతూ కార్మికుడి కుటుంబానికి న్యాయం జరిగే వరకు పోరాడుతామన్నారు.

అదృశ్యమైన మహిళ హత్య?

ప్రజాశక్తి -భీమునిపట్నం : స్థానిక బీచ్ రోడ్డు మార్లిన్ కే హోటల్ ఎదురుగా ఎర్రమట్టి దిబ్బలు ప్రాంతంలో ఓ మహిళ మృతదేహం మంగళవారం పోలీసులకు లభ్యమైంది. మృతదేహం గుర్తు పట్టలేని విధంగా ఉంది. చనిపోయి దాదాపు 10 రోజులుపైబడి ఉండొచ్చని పోలీసులు భావిస్తున్నారు. పోలీసులు, కుటుంబ సభ్యులు అందించిన వివరాలు ప్రకారం.. చెట్టుకు చున్నీతో మహిళ జుట్టు వేలాడి ఉండడం, కింద పడిన చెప్పులు, బట్టలు, మృతురాలి చేతి పై ఉన్న పచ్చ బొట్టు ఆధారంగా జివిఎంసి మూడో వార్డు కృష్ణా కాలనీకి చెందిన వివాహిత బంగారు కవిత (28)గా గుర్తించారు. సంఘటనా స్థలానికి సిఐ బి.తిరుమలరావు, ఎస్ఐ రాధాకృష్ణ, క్లూస్ టీం చేరుకుని దర్యాప్తు చేస్తున్నారు. మృతికి కారణాలను లోతుగా విచారణ చేస్తున్నారు. మృతురాలు కవిత కొంతకాలం ప్రైవేట్ స్కూల్లో టీచర్‌గా పనిచేశారు. ఆమె భర్త పైడిరాజు చిప్పాడ దివీస్‌లో డ్రైవర్‌గా పని చేసేవారు. వీరికి వివాహమై సుమారు తొమ్మిదేళ్లు అయింది. ఇద్దరు ఆడ పిల్లలు ఉన్నారు. 9 ఏళ్ల కుమార్తె సమీరా, ఏడాది కుమార్తె వర్షిత ఉన్నారు. మృతురాలు చేతిపై వర్షిత అని పచ్చ బొట్టు ఉండడంతో కవితగా కుటుంబ సభ్యులు నిర్ధారణకొచ్చారు.

ఇంటి నుంచి బయటకు వెళ్లిన తన కుమార్తె తమ కుమార్తె కవిత అదృశ్యమైనట్లు మృతురాలి తల్లిదండ్రులు వరలక్ష్మి, శ్రీను మే నెలలో పోలీసులకు ఫిర్యాదు చేశారు. స్థానిక తోట వీధికి చెందిన రాజు కిడ్నాప్ చేసి ఉంటాడని అనుమానం వ్యక్తంచేశారు. రాజు హత్య చేసి ఆత్మహత్యగా చిత్రీకరించేందుకు కుట్ర పన్నాడని కుటుంబ సభ్యులు ఆరోపిస్తున్నారు. వివాహేతర సంబంధమే ఈ హత్యకు దారి తీసి ఉంటుందన్న కోణంలో పోలీసులు విచారణ వేగవంతం చేశారు.

బైక్‌ల దొంగ అరెస్టు

ప్రజాశక్తి-అనకాపల్లి రూరల్ : ద్విచక్ర వాహనాలను అపహరించిన మాకాల ధనుకుమార్ అనే వ్యక్తిని పోలీసులు సోమవారం అరెస్టు చేశారు. ఈ మేరకు కేసు వివరాలను సిఐ విజయ కుమార్ మంగళవారం వెల్లడించారు. అనకాపల్లి టౌన్ పోలీస్ స్టేషన్ ఎస్ఐ వెంకటేశ్వరరావు నిందితుడు మాకాల ధనుకుమార్‌ను అరెస్టు చేసి ఆయన వద్ద నుండి ఏపి 31డిజి 4110 నెంబర్ గల గ్లామర్ ద్విచక్ర వాహనాన్ని, గతంలో దొంగిలించిన ఏపి 31సిడబ్ల్యూ 3137 నెంబర్ గల 150సిసి పల్సర్ బండిని స్వాధీనం చేసుకున్నారు. నిందితునిపై కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలిస్తున్నట్లు సీఐ తెలిపారు.

హత్యాయత్నం కేసులో నిందితుడు అరెస్టు

ప్రజాశక్తి-దేవరాపల్లి : మండల కేంద్రం దేవరాపల్లి గాలి వీధిలో ఈనెల 13న నిద్రిస్తున్న భార్యపై విచక్షణ రహితంగా కత్తితో దాడి చేసి హత్యాయత్నానికి పాల్పడిన కేసులో నిందితుడు కోన రామును మంగళవారం అరెస్టు చేసినట్లు ఎస్సై టి.మల్లేశ్వరరావు తెలిపారు. కుటుంబ కలహాలతో భార్య కోన దేవిని కత్తితో దాడి చేసి గాయపరిచి పరారైన రామును స్థానిక జగనన్న కాలనీలో పట్టుకొని జ్యుడీషియల్ రిమాండ్ నిమిత్తం చోడవరం కోర్టుకు తరలించినట్లు ఎస్సై విలేకరులకు చెప్పారు.

పెన్షనర్ల సమస్యలు పరిష్కరించాలి

ప్రజాశక్తి-గోపాలపట్నం : పెన్షనర్ల సమస్యలను పరిష్కరించాలని ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ (ఎపిఆర్‌పిఎ) నాయకులు డిమాండ్ చేశారు. ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ జిల్లా కమిటీ సమావేశం ఎన్ఎడి కొత్తరోడ్డులో ఆహ్వానం ఫంక్షన్ హాల్‌లో మంగళవారం నిర్వహించారు. వివిధ ట్రేడు యూనియన్ల, పెన్సనర్ల సంఘాల నాయకులు, సభ్యులు హాజరయ్యారు. సంఘం జిల్లా అధ్యక్షుడు దీనబందు అధ్యక్షతన జరిగిన సమావేశంలో సెంట్రల్ పెన్షనర్ల సంఘం అధ్యక్షుడు పి.గోపాలకృష్ణ మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వం విశ్రాంత ఉద్యోగులకు ఇస్తున్న వైద్య సదుపాయాల్లో అనేక కోతలు పెడుతుందన్నారు. పార్లమెంటులో ఫైనాన్స్ బిల్లుతోపాటు విశ్రాంత ఉద్యోగులకు ఇకపై పిఆర్‌సి ద్వారా కలిగే ప్రయోజనాలను రాకుండా అడ్డుకొనే ప్రయత్నాలు ఆరంభమయ్యాయని తెలిపారు. ఎరియర్స్‌పై కూడా మీనమేషాలు లెక్కపెడుతున్నారని వివరించారు. ఐఎన్‌టియుసి నాయకులు మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వం కార్మికులకు వ్యతిరేకంగా తెచ్చిన లేబర్ కోడ్‌కు వ్యతిరేకంగా జులై 9వ తేదీన జరిగే దేశవ్యాప్త సమ్మెలో ఇతర డిమాండ్లతో పాటు పెన్సనర్ల ప్రధాన డిమాండ్ పెన్సన్ రూ.10 వేలు చేయలానే అంశం ఉందని వివరించారు. ఈ సమ్మెలో పెన్సనర్లు పెద్ద ఎత్తున పాల్గొవాలని పిలుపునిచ్చారు. ఎపిఆర్‌పిఎ రాష్ట్ర కార్యదర్శి కె.సత్తిరాజు మాట్లాడుతూ, హయ్యర్ పెన్సన్ 75 లక్షల మందిలో 4 శాతం మందికి మాత్రమే ఇస్తున్నట్లు పిఎఫ్ కార్యాలయ ప్రకటన ద్వార అర్థం అవుతుందన్నారు. వెంటనే కనీస పెన్షన్ పెంచి అందరికీ మంజూరు చేయాలని డిమాండ్‌చేశారు. పెన్షనర్లు తమ డిమాండ్ సాధనకు ఐక్యంగా పెద్ద ఎత్తున ఉద్యమించాలని పిలుపునిచ్చారు. సిఐటియు జిల్లా కార్యదర్శి ఆర్‌కెఎస్‌వి.కుమార్ మాట్లాడుతూ, పెన్షనర్లకు సిఐటియు అండగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో స్టేట్‌బ్యాంక్ పెన్సనర్ల నాయకులు శర్మ, ఎల్ఐసి పెన్షనర్స్ సంఘం కార్యదర్శి గణేష్, ఎన్జీవో నాయకులు డిడి.ప్రసాదరావు, సిఐటియు నాయకులు కనకారావు, బిటి.మూర్తి, నాయకులు హుస్సేన్ పాల్గొన్నారు.



సదస్సులో పాల్గొన్న పెన్షనర్ల సంఘం నాయకులు


సదస్సుకు హాజరైన పెన్షనర్లు


సదస్సులో శస్త్రచికిత్స అనుభవాలను వివరిస్తున్న డాక్టర్ రవి వట్టివల్లి

ఆసియా పసిఫిక్ నీ ఆర్థోప్లాస్టీ కోర్సు ఫ్యాకల్టీగా రవి వట్టివల్లి

ప్రజాశక్తి - ఆరిలోవ : ఆసియా పసిఫిక్ నీ ఆర్థోప్లాస్టీ కోర్సు- 2025కు ఫ్యాకల్టీగా భారతదేశం తరపున కేర్ ఆసుపత్రి వైద్యులు డాక్టర్ రవి వట్టివల్లిని ఆహ్వానించారు. ఇటీవల థాయిలాండ్‌లోని బ్యాంకాక్ నగరంలో రెండు రోజుల పాటు జరిగిన అంతర్జాతీయ సదస్సులో మోకాలు మార్పిడి శస్త్ర చికిత్సలో తాజా పరిణామాలు, సాంకేతికతలు, నిపుణుల అనుభవాలు అనే అంశంపై జరిగిన చర్చలో డాక్టర్ రవి వట్టివల్లి పాల్గొన్నారు. డాక్టర్ వట్లివల్లి భారత్ తరపున ప్రాతినిధ్యం వహించిన ఐదుగురు ఫ్యాకల్టీ సభ్యులలో ఒకరిగా పాల్గొనడం గర్వకారణంగా ఉందని కేర్ ఆసుపత్రి యాజమాన్యం ప్రకటించింది. ఈ అంతర్జాతీయ వేదికలో డాక్టర్ వట్టివల్లి పాల్గొనడం ద్వారా శస్త్రచికిత్స రంగంలో భారత ప్రతిభను ప్రదర్శించడమే కాకుండా, ప్రపంచ స్థాయి నూతన పరిజ్ఞానాన్ని మన దేశానికి అందించాలనే ఆయన సంకల్పం మరోసారి వ్యక్తమైందని పేర్కొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న ఇపిఎస్ భాగ్యలక్ష్మి

పర్యావరణ పరిరక్షణకు కృషి చేయాలి

ప్రజాశక్తి -ములగాడ : పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని జాతీయ సేవా పథకం జిల్లా నోడల్ అధికారి ఇపిఎస్.భాగ్యలక్ష్మి అన్నారు. మల్కాపురంలోని సెయింట్ జోసెఫ్స్ హైస్కూల్ ఆధ్వర్యాన పర్యావరణ పరిరక్షణ అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, జనాభా, విద్యుత్, ప్లాస్టిక్ వినియోగం పెరగడం వల్ల, అపార్ట్‌మెంట్లు నిర్మించడం వల్ల, పారిశ్రామికీకరణ వల్ల పర్యావరణం తీవ్రంగా దెబ్బతింటోందని అన్నారు. పర్యావరణాన్ని కాపాడడానికి ప్రతి ఒక్కరూ మొక్కలను విరివిగా పెంచాలని, ప్రజారవాణా వ్యవస్థను ఉపయోగించాలని, ప్లాస్టిక్ వాడకాన్ని కనీస స్థాయికి తగ్గించాలని కోరారు. పాఠశాల ప్రిన్సిపల్ సిస్టర్ అని చెరియన్ మాట్లాడుతూ, సహజ వనరులను కాపాడటంలో బాధ్యతాయుతంగా వ్యవహరించాలన్నారు. మల్కాపురంలోని సెయింట్ జోసెఫ్స్ స్కూల్ నుండి జవహర్‌నగర్, ఉడా కాలనీల మీదుగా కోరమండల్ గేటు వద్ద గల పార్కుకు ర్యాలీ చేరుకుంది. దారి పొడవునా విద్యార్థులు పర్యావరణ పరిరక్షణపై నినాదాలు ఇచ్చారు. కార్యక్రమంలో పాఠశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు. ర్యాలీలో భాగంగా విద్యార్థులు స్కూల్, కాలేజీ ప్రాంగణంలో మొక్కలు నాటారు.

జనసేనలో పలువురి చేరిక

ప్రజాశక్తి-సీతమ్మధార : దక్షిణ నియోజకవర్గం ఎమ్మెల్యే, జనసేన నగర అధ్యక్షులు వంశీకృష్ణ శ్రీనివాస్ సమక్షంలో జివిఎంసి 36వ వార్డు కార్పొరేటర్ మాసిపోగు మేరిజోన్స్, మాసిపోగు రాజు ఆధ్వర్యాన వార్డుకు చెందిన పలువురు జనసేన పార్టీలో మంగళవారం చేరారు. వైసిపి ఎస్‌సి సెల్ జిల్లా జనరల్ సెక్రటరీ కుందేటి సుధాకర్, శ్రీ విగ్నేశ్వర స్వామి టెంపుల్ చైర్మన్ కెవి.నరసింగరావు, వార్డు బిసి సెల్ ప్రెసిడెంట్ చల్లపల్లి కుంచెయ్య, రమణి, జగన్మోహనరావు, వడ్డాది విజయలక్ష్మి, సవరపు రాజు, కొల్లి చిన్న, వంగళపూడి శ్రీనివాసరావు తదితర 150 మంది సీతంపేటలోని జనసేన కార్యాలయంలో పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మేరిజోన్స్ మాట్లాడుతూ, ఎమ్మెల్యే వంశీకృష్ణ చేసే అభివృద్ధి పనులు, సేవా కార్యక్రమాలు నచ్చి జనసేనలో చేరారని తెలిపారు. ఎమ్మెల్యే వంశీకృష్ణ మాట్లాడుతూ, భవిష్యత్తులో నియోజకవర్గంలో మరిన్ని అభివృద్ధి పనులు, సేవా కార్యక్రమాలకు చేపడతామని తెలిపారు.

9న సమ్మెను జయప్రదం చేయండి

సిఐటియు జిల్లా కార్యదర్శి జగన్


సమావేశంలో మాట్లాడుతున్న సిఐటియు జిల్లా కార్యదర్శి జగన్

ప్రజాశక్తి-పెందుర్తి : కార్మిక హక్కులను కాలరాసేలా కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన లేబర్ కోడ్స్ రద్దు చేయాలని కోరుతూ జులై 9వ తేదీన నిర్వహించతలపెట్టిన సమ్మెను జయప్రదంచేయాలని సిఐటియు జిల్లా కార్యదర్శి బి.జగన్ పిలుపునిచ్చారు. ఎపి.ఆశ వర్కర్స్ యూనియన్ పెందుర్తి మండల విస్తృత స్థాయి సమావేశం పెందుర్తి సిఐటియు కార్యాలయంలో మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి జగన్, ఆశ వర్కర్ల యూనియన్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఎస్.పద్మ, వి.మేరీ మాట్లాడుతూ, పెరిగిన ధరలకనుగుణంగా ఆశాలకు కనీస వేతనం ఇవ్వాలని, ఇప్పటికే అంగీకరించిన 62 సంవత్సరాల సర్వీసు, గ్రాట్యుటీ, సెలవులు తదితర అంశాలపై వెంటనే జిఒలు విడుదలచేయాలని డిమాండ్ చేశారు. అనంతరం కమిటీ అధ్యక్ష కార్యదర్శులను ఎన్నుకున్నారు. పెందుర్తి యుపిహెచ్‌సి అధ్యక్ష కార్యదర్శులుగా ఎం.రమణమ్మ, ఎస్తేరు అజ్జిబిబి, చిన ముషిడివాడ యుపిహెచ్‌సి అధ్యక్ష కార్యదర్శులుగా సత్య, గంగ, ముత్యమాంబ యుపిహెచ్‌సి అధ్యక్ష కార్యదర్శులుగా మహాలక్ష్మి, భారతి, శ్రీకాంత్‌నగర్ కన్వీనర్‌గా వసుధ, మండల అధ్యక్ష కార్యదర్శులుగా ఎం.రమణమ్మ, ఆర్.కళావతి ఎన్నికయ్యారు.


భాష్యం బుక్ స్టోర్‌ను సీజ్ చేస్తున్న ఎంఇఒ

భాష్యం బుక్ స్టోర్ సీజ్

ప్రజాశక్తి-సీతమ్మధార : ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా అక్రమంగా పాఠశాల పేరుతో ముద్రించిన పుస్తకాలు, యూనిఫామ్, బ్యాగులు, స్టేషనరీని భాష్యం పాఠశాలలో విక్రయిస్తున్నట్లు ఎఐఎస్ఎఫ్ నాయకుల ఫిర్యాదు మేరకు స్కూల్ బుక్ స్టోర్‌ను ఎంఇఒ కె.అమృత బాలామణి మంగళవారం సీజ్ చేశారు. ఈ సందర్భంగా ఎఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి ఉల్లం.నాగరాజు మాట్లాడుతూ, తల్లిదండ్రుల నుండి రూ.వేలల్లో వసూలు చేస్తూ విద్యను వ్యాపారం చేస్తున్న భాష్యం యాజమాన్యాన్ని అడ్డుకొని, బుక్ స్టోర్‌ను సీజ్ చేయాలని ఎంఇఒకు ఫిర్యాదుచేసినట్లు తెలిపారు. దీనిపై ఎంఇఒ పాఠశాల బుక్ స్టోర్‌ను సందర్శించి, పుస్తకాలపై ఎమ్మార్పీ రేటు లేకుండా స్కూల్ పేరుతో ముద్రించి విక్రయించడాన్ని గమనించి సీజ్ చేసినట్లు తెలిపారు. జిల్లాలో పూర్తిస్థాయిలో విద్యాశాఖ అధికారులు తనిఖీలు నిర్వహించకపోవడంతో వారు చేయాల్సిన పనిని ఎఐఎస్ఎఫ్ నాయకులు చేస్తున్నారని తెలిపారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి అనుమతులు లేని ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థల గుర్తింపు రద్దుచేయాలని, ఫీజుల దోపిడీ, పుస్తకాల పేరుతో రూ.వేలల్లో వ్యాపారం చేస్తున్న పాఠశాలలు, కళాశాలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో విద్యార్థులు తల్లిదండ్రులతో కలిసి విద్యాశాఖ కార్యాలయం వద్ద ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు పి.శేఖర్, కార్యవర్గ సభ్యుడు గ్రేస్ ప్రకాష్, సభ్యులు గణేష్, అభి పాల్గొన్నారు.

నేడు అచ్చిబాబు, బంగారయ్యల సంస్మరణ సభ

ప్రజాశక్తి - ఆనందపురం : ఆనందపురం మండలం గండిగుండం గ్రామానికి చెందిన మదపాడ అచ్చిబాబు (80), ఆయన పెద్ద కుమారుడు మదపాడ బంగారయ్య (49) సంస్మరణ సభ బుధవారం గండిగుండం గ్రామంలో నిర్వహించనున్నట్లు కుటుంబ సభ్యులు, రెండవ కుమారుడు మదపాడ శ్రీను తెలిపారు. గత నెల 28వ తేదీన తండ్రి అచ్చిబాబు, కొద్ది గంటల వ్యవధిలో కుమారుడు బంగారయ్య అనారోగ్య సమస్యల కారణంగా మృతి చెందారు. ఒకే కుటుంబంలో ఇద్దరు మృతిచెందడంతో గ్రామంలో తీవ్ర విషాదం నెలకొంది. గ్రామంలోని సుమారు 800 కుటుంబాల్లో 300కుపైగా మదపాడ కుటుంబానికి చెందినవారే ఉండటంతో సమూహ ధ్ణుఖానికి దారి తీసింది.

ఆదర్శ కుటుంబ పెద్దగా అచ్చిబాబు

అచ్చిబాబు వ్యవసాయంతో పాటు సరుగుడు కర్రల వ్యాపారం చేస్తూ భాగా స్థిరపడ్డారు. కుటుంబాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దారు. 9 మంది అన్నదమ్ములను, ముగ్గురు చెల్లెళ్లను, నలుగురు కుమారులను ఆయన విద్యావంతులుగా తీర్చిదిద్దారు. గ్రామంలో ఆదర్శ కుటుంబ పెద్దగా పేరు పొందారు. ఆయన కుమారులు బంగారయ్య, శ్రీను, అప్పలరాజు, దుర్గారావు ఉద్యోగ, వ్యాపారాల్లో స్థిరపడ్డారు.

బంగారయ్య కుటుంబం

అచ్చిబాబు కుమారుడైన బంగారయ్యకు భార్య అన్నపూర్ణ, కుమారులు మహేష్, రాజేష్ ఉన్నారు. మహేష్ విశాఖపట్నంలోని డబ్ల్యూఎన్ఎస్ సంస్థలో ఉద్యోగం చేస్తున్నారు. రాజేష్ హైదరాబాద్‌లో సాఫ్ట్‌వేర్ కంపెనీలో పని చేస్తున్నారు. తండ్రి, తాతలకు బాసటగా ఉండాలనే సంకల్పంతో ఉన్న ఈ కుటుంబం ఆకస్మిక మరణాలతో తీవ్ర శోకసంద్రంలో మునిగిపోయింది.

బుధవారం నిర్వహించే సంస్మరణ సభకు పలువురు రాజకీయ నాయకులు, విద్యావేత్తలు, వ్యాపారవేత్తలు హాజరై కుటుంబ సభ్యులను పరామర్శించనున్నారు.


అచ్చిబాబు


బంగారయ్య

ఇజ్రాయిల్ యుద్ధోన్మాదాన్ని ఖండించండి

పాలస్తీనా సంఘీభావ ర్యాలీలో వామపక్షాల పిలుపు

ప్రజాశక్తి - విశాఖ కలెక్టరేట్

పాలస్తీనా, ఇరాన్‌లపై ఇజ్రాయిల్ యుద్ధోన్మాదాన్ని ప్రజలు ఖండించాలని, పాలస్తీనా ప్రజలకు అండగా నిలవాలని, అమెరికా సామ్రాజ్యవాదాన్ని వ్యతిరేకించాలని సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి జెవి.సత్యన్నారాయణమూర్తి, సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు డాక్టర్ బి.గంగారావు ప్రజలకు పిలుపునిచ్చారు. పాలస్తీనా ప్రజలకు సంఘీభావం తెలుపుతూ విశాఖలో వామపక్ష పార్టీలు ఆర్‌టిసి కాంప్లెక్స్ దరి గురజాడ విగ్రహం జంక్షన్ నుంచి ఆశీలమెట్ట మీదుగా జివిఎంసి గాంధీ విగ్రహం వరకు 'యుద్ధం వద్దు, అమెరికా సామ్రాజ్యవాదం నశించాలి, పాలస్తీనియన్లపై ఇజ్రాయిల్ ఊచకోతలను ఖండించండి' అంటూ పెద్దపెట్టున నినాదాలు చేస్తూ మంగళవారం ప్రదర్శన చేపట్టాయి. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ గాజాలోని పాలస్తీనియన్లపై ఇజ్రాయిల్ ప్రభుత్వం సాగిస్తున్న ఊచకోతను తీవ్రంగా ఖండించారు. ఆస్పత్రులు, పాఠశాలలు, శరణార్థుల కేంద్రాలతో సహా కీలకమైన మౌలిక వసతులన్నింటినీ ఉద్దేశ్యపూర్వకంగా ఇజ్రాయిల్ నాశనం చేసిందన్నారు. ప్రపంచంలో సామ్రాజ్యవాద మనుగడ కోసం అమెరికా అనేక దేశాలమధ్య యుద్ధాలు సృష్టించి ముందుకు సాగాలనుకోవడాన్ని తీవ్రంగా ఖండించారు. నేడు ఇరాన్‌పై ఇజ్రాయిల్ దాడులు, మరోవైపు గాజాలో సుదీర్ఘకాలంగా కొనసాగుతున్న యుద్ధం, రష్యా, ఉక్రెయిన్‌ల మధ్య దాడులు ఇలా పశ్చిమాసియా వ్యాప్తంగా ఉద్రిక్తతలు పెచ్చరిల్లుతున్నాయన్నారు. ప్రజలే లక్ష్యంగా ఇజ్రాయిల్ దాడులు చేయడం, మానవ విధ్వంసానికి పూనుకోవడాన్ని ప్రజలు వ్యతిరేకించాలన్నారు. భారత ప్రభుత్వం ఇజ్రాయిల్ పట్ల మెతక వైఖరి అవలంబిస్తోందన్నారు. పాలస్తీనా ప్రయోజనాలకు ఇప్పటివరకు మన దేశం ఇచ్చిన చారిత్రక మద్దతుకు అనుగుణంగా భారత ప్రభుత్వం సూత్రబద్ధమైన వైఖరి తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో హెచ్‌ఆర్‌ఎఫ్ నాయకులు వివిఎస్.కృష్ణ, సిపిఎం నాయకులు పి.మణి, బొట్ట ఈశ్వరమ్మ, వి.నరేంద్ర కుమార్, సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్‌కె.రెహ్మాన్, సహాయ కార్యదర్శులు కె.సత్యన్నారాయణ, పి.చంద్రశేఖర్, ఎస్‌యుసిఐ (సి) నాయకులు ఎస్.గోవిందరాజులు, ప్రజాపోరు నాయకులు దేవా, నరసింహారావు పాల్గొన్నారు.



విశాఖలో సంఘీభావ కార్యక్రమంలో మాట్లాడుతున్న డాక్టర్ గంగారావు

అనకాపల్లి : పాలస్తీనాలోని గాజాపై ఇజ్రాయెల్ చేస్తున్న ఆటవిక దాడులను, యుద్ధాన్ని ఆపాలని, కాల్పుల విరమణ జరిపి ఘర్షణలకు స్వస్తి పలకాలని కోరుతూ మంగళవారం దేశవ్యాప్త పిలుపులో భాగంగా అనకాపల్లి నాలుగు రోడ్ల జంక్షన్ అంబేద్కర్ విగ్రహం వద్ద వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో పాలస్తీనా సంఘీభావ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఆర్.శంకరరావు, సిపిఐ జిల్లా కార్యదర్శి మాకిరెడ్డి రామునాయుడు మాట్లాడుతూ ఇజ్రాయెల్ పాలస్తీనాపై 20 మాసాలుగా విచక్షణారహితంగా క్రూరమైన దాడులకు దిగిందని, ఇందులో 62 వేల మందికి పైగా పాలస్తీనీయులు మరణించారని తెలిపారు. వీరిలో మహిళలు, చిన్నారులు ఎక్కువగా ఉన్నారన్నారు. మన దేశంలో ఎవరు అధికారంలో ఉన్నా పాలస్తీనాకు మద్దతుగా ఉండేవారని, కాని మోడీ ప్రభుత్వం మాత్రం ఇజ్రాయెల్ తరుపున ఉండడం దుర్మార్గమన్నారు. కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు డి.వెంకన్న, జిల్లా కమిటీ సభ్యులు వివి.శ్రీనివాసరావు, ఆర్.రాము, బి.ఉమామహేశ్వరరావు, నాయకులు జి.నాయనబాబు, కె.ఈశ్వరరావు, కె.భవాని, జి.సుభాషిణి, సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి ఆర్.దొరబాబు, నాయకులు డి.గురుబాబు, వైఎన్.భద్రం, వియ్యపు రాజు పాల్గొన్నారు.


వినతిపత్రం ఇస్తున్న ఐద్వా నాయకులు

పారిశుధ్య సమస్యపై ఐద్వా వినతి

ప్రజాశక్తి-రాంబిల్లి : మండలంలోని అప్పారాయుడుపాడు గ్రామంలో పారిశుధ్య సమస్యపై అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) ఆధ్వర్యంలో మంగళవారం గ్రామ సచివాలయ అధికారులకు వినతిపత్రం అందజేశారు. ఐద్వా జిల్లా జాయింట్ సెక్రెటరీ మంగతాయారి మాట్లాడుతూ అప్పారాయుడుపాడు గ్రామంలోని కాలవలో చెత్త సమస్య తీవ్రంగా ఉందని, కాలవలో క్లియర్ చేయకపోవడం వలన చెత్త పేరుకుపోయి స్థానికులు మలేరియా వంటి విష జ్వరాల బారిన పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే సమస్యను పరిష్కారం చేయకుంటే ఆందోళన చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో ఐద్వా స్థానిక కమిటీ అధ్యక్ష, కార్యదర్శులు మాదిరి, శ్యామల తదితరులు పాల్గొన్నారు.

సామాజిక భవనం నిర్మాణానికి శంకుస్థాపన

ప్రజాశక్తి-పరవాడ : మండలంలోని తానాం గ్రామంలో గ్రామ పంచాయతీ సాధారణ నిధులతో బిసి కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి మంగళవారం శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో అనకాపల్లి మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ కన్నూరు వెంకటరమణ, మాజీ జెడ్‌పిటిసి పైల జగన్నాధరావు, ఉప సర్పంచ్ వర్రి మంగ లక్ష్మి, వార్డు సభ్యులు, నాయకులు రొంగల లక్ష్మీ దేవి, గోరుపూటి రాజు, సన్యాసినాయుడు, గోరుపూటి సతీష్, వర్రి వెంకటరమణ, వర్రి వసంతరావు, రొంగల అప్పారావు, గోరుపూటి సోమునాయుడు, కూండ్రపు కృష్ణ పాల్గొన్నారు.

'ఏడాది పాలనలో అంతా మోసమే'

ప్రజాశక్తి-పరవాడ : కూటమి ప్రభుత్వ ఏడాది పాలన మొత్తం మోసమేనని మాజీ ఎమ్మెల్యే అన్నంరెడ్డి అదీప్‌రాజ్ ఆరోపించారు. చంద్రబాబు ప్రభుత్వ ఏడాది పాలనపై వైసిపి రూపొందించిన 'జగన్ అంటే నమ్మకం, చంద్రబాబు అంటే మోసం' పుస్తకాన్ని స్థానిక పార్టీ కార్యాలయంలో ఆయన ఆవిష్కరించారు. వైసిపి మండల పార్టీ అధ్యక్షులు కోన రామారావు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో వైసిపి సీఈసీ సభ్యులు పైల శ్రీనివాసరావు, జడ్పీటీసీ పైల సన్యాసిరాజు, నాయకులు చుక్క రాము నాయుడు, వెన్నెల సన్యాసిరావు, సర్పంచ్‌లు వెన్నెల అప్పారావు, బోండా కనకరావు, కూండ్రపు వరలక్ష్మి సీతారామయ్య, గొర్లి గోపి అమ్ములు, నాయకులు బండారు శ్రవణ్, కావలి రాజు, పైల సత్యనారాయణ కావలి వాసు, బొద్దపు చిన్నారావు, మడక సూరిబాబు, దెన్న శ్రీనివాసరావు, కృష్ణంనాయుడు, ఉమమహేశ్వరి, కీర్తన, వినోద్, జగదీష్ పాల్గొన్నారు.

గ్రామాల్లో 'పొలం పిలుస్తోంది'

ప్రజాశక్తి-రాంబిల్లి : మండలంలోని కొప్పుగొండుపాలెం, రాంబిల్లి గ్రామాలలో పొలం పిలుస్తోంది కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి-సి.సుమంత మాట్లాడుతూ కొబ్బరి, జీడి తోటలలో మొక్కకి 50గ్రాముల చొప్పున జింక్, బోరాన్ వేయాలన్నారు. రైతులకు అవసరమైన వరి విత్తనాలు ఆయా రైతు సేవాకేంద్రాల్లో అందుబాటులో ఉన్నాయని చెప్పారు. కార్యక్రమంలో ప్రకృతి వ్యవసాయ సిబ్బంది శ్రీనివాస్, కుమారి, పైడికొండ, కోటేశ్వరరావు, వివిఎ రాజు, పాల్గొన్నారు.

శాప్ చైర్మన్‌ను కలిసిన బుచ్చిరాజు

ప్రజాశక్తి-సబ్బవరం : ఆంధ్రప్రదేశ్ స్పోర్ట్స్ అథారిటీ (శాప్) చైర్మన్ రవి నాయుడును విశాఖపట్నం ఎయిర్ పోర్ట్‌లో మంగళవారం శాప్ డైరెక్టర్ పిబివిఎస్ఎన్ రాజు (బుచ్చిరాజు) మర్యాదపూర్వకంగా కలిశారు. ఆయనకు దశ్శాలువ కప్పి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ కోరాడ శ్రీనివాసరావు, పెంటి రాజు తదితరులు పాల్గొన్నారు.


రవి నాయుడును సత్కరిస్తున్న బుచ్చిరాజు తదితరులు

మండల తహశీల్దారుగా భుజంగరావు


బాధ్యతలు స్వీకరించిన భుజంగరావు

ప్రజాశక్తి-కె.కోటపాడు : మండల తహశీల్దారుగా ఎం.భుజంగరావు మంగళవారం బాధ్యతలు చేపట్టారు. కొన్ని నెలలుగా తహశీల్దారు పోస్టు ఖాళీగా ఉంది. డిప్యూటీ తహశీల్దార్ రమేష్‌బాబు ఇన్‌ఛార్జి తహశీల్దారుగా వ్యవహరిస్తున్నారు. మంగళవారం తహశీల్దారు బాధ్యతలు స్వీకరించిన భుజంగరావు ములగాడ నుండి బదిలీపై ఇక్కడికి వచ్చారు. ప్రజలకు, రైతులకు అందుబాటులో ఉండి రెవెన్యూ సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తానని ఆయన హామీ ఇచ్చారు.

డెంగీతో అంగన్వాడీ కార్యకర్త మృతి

ప్రజాశక్తి-రాంబిల్లి : రాంబిల్లి మండలం చిన్న కలవలపల్లి గ్రామంలో అంగన్వాడీ టీచర్ జల్లి వరలక్ష్మి డెంగీ జ్వరంతో కొన్ని రోజులుగా బాధపడుతూ మృతి చెందారు. వరలక్ష్మి కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని, అంగన్వాడీ టీచర్లు, ఆయాలు, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు జి.దేవుడు నాయుడు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

ఎరువులు పంపిణీ చేయాలని ధర్నా

ప్రజాశక్తి-మునగపాక : మండలంలో ఎరువులు పంపిణీ చేపట్టి రైతులను ఆదుకోవాలని వైసిపి రాష్ట్ర కార్యదర్శి బొడ్డేడ ప్రసాద్ డిమాండ్ చేశారు. ఈ మేరకు స్థానిక మండల వ్యవసాయ కార్యాలయం ఎదుట మంగళవారం ధర్నా చేపట్టారు. అనంతరం వ్యవసాయ కార్యాలయంలో సిబ్బందికి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ప్రసాద్ మాట్లాడుతూ ఖరీఫ్ సీజన్ ప్రారంభమైన తరుణంలో రైతులకు ఎరువులు అందుబాటులో లేక తీవ్ర ఇబ్బంది పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మండలంలో 5000 హెక్టార్లో రైతులు సేద్యం చేపడుతున్నారని, దానికి సుమారు 25,000 బస్తాలు ఎరువులు అవసరం అవుతుందని పేర్కొన్నారు. చాలా ప్రాంతాలలో ఎరువులు పంపిణీ చేపట్టకపోవడం వలన రూ.272 విలువ చేసే యూరియా ప్రైవేటు మార్కెట్లలో రూ.350 పైబడి రైతులు కొనుగోలు చేయాల్సిన పరిస్థితి ఏర్పడిందని పేర్కొన్నారు. జిల్లా వ్యవసాయ అధికారులు తక్షణమే దీనిపై స్పందించి ఆర్బీకే సెంటర్లలో ఎరువులు లభ్యమయ్యే విధంగా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో రైతు నాయకులు కాండ్రేగుల నూకరాజు, దాసర అప్పారావు, మద్దాల వీరు నాయుడు, బుజ్జి తదితరులు పాల్గొన్నారు.


ధర్నా చేస్తున్న వైసిపి నేతలు, రైతులు

ఉపాధి యూనిట్ల ద్వారా మహిళా సాధికారత


ఎన్ఆర్ఎల్ఎం బృందానికి స్వాగతం పలుకుతున్న శచీదేవి

ప్రజాశక్తి-అనకాపల్లి

మహిళలకు జీవనోపాధి యూనిట్లు నెలకొల్పడం ద్వారా ఆర్థికాభివృద్ధి, మహిళా సాధికారత సాధించవచ్చని ఎన్ఆర్ఎల్ఎం నేషనల్ మిషన్ మేనేజర్ రాజీవ్ కుమార్ సింఘాల్ స్పష్టం చేశారు. జిల్లాలో సర్ప్ ద్వారా మహిళలు నిర్వహిస్తున్న పలు ఉపాధి యూనిట్లను ఎన్ఆర్ఎల్ఎం నేషనల్ మిషన్ బృందం మంగళవారం సందర్శించింది. జిల్లాలోని చోడవరం మండలం దుడ్డుపాలెంలో మిల్లెట్ ఆర్గానిక్ పౌడర్ తయారీ కేంద్రం, వి మాడుగుల మండలం కేజే పురం బి క్యూబ్ గార్మెంట్ యూనిట్, ఎన్టీఆర్ జిల్లా ఆసుపత్రి వద్ద జిల్లా సమాఖ్య ఆధ్వర్యంలో నడుస్తున్న గాటోస్ కేఫ్, సంగీత ఎంబ్రాయిడరీ టైలరింగ్ యూనిట్, రాజుపాలెం వద్ద జీడిపప్పు తయారీ యూనిట్, కొత్తూరు నరసింగరావుపేట వద్ద బెల్లం పీఎం ఎఫ్ఎంఈ యూనిట్లను సందర్శించారు. మహిళలు ఆర్థికంగా బలోపేతం అయ్యేందుకు జిల్లాలో మరిన్ని యూనిట్లు ఏర్పాటు చేయాలని సూచించారు. కార్యక్రమంలో డిఆర్డిఏ ప్రాజెక్టు డైరెక్టర్ కె.శచీదేవి, సర్ప్ కన్సల్టెంట్ ఆర్.విజయ్ కుమార్, అడిషనల్ డైరెక్టర్ కె.సరళ, ఐఐఎం వైజాగ్ ఇంక్యుబేషన్ సెంటర్ హర్ష వికాస్, అడిషనల్ ప్రాజెక్ట్ డైరెక్టర్ విగ్నేష్, డిపిఎం డైజీ, జీవనోపాదులు డిపిఎం సత్యనారాయణ, కుమార స్వామి, వెంకటరమణ, పోతల రమణ, సుశీల, రత్నప్రభ, సిబ్బంది పాల్గొన్నారు.

రైతులకు వరి విత్తనాల పంపిణీ

ప్రజాశక్తి-అనకాపల్లి : అనకాపల్లి మండలం వెంకుపాలెం, సీతానగరం, సుందరయ్యపేట గ్రామాల్లో రైతులకు వరి విత్తనాలను శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ మంగళవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతు సేవా కేంద్రాల ద్వారా రైతులకు కావలసిన విత్తనాలు, ఎరువులు, క్రిమిసంహారక మందులు అందజేయనున్నట్లు చెప్పారు. మాజీ జడ్పిటిసి సభ్యులు భరత్‌బాబు, ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు చదరం నాగేశ్వరరావు, సీతానగరం, వెంకుపాలెం,సుందరయ్య పేట, కూటమి నాయకులు, వ్యవసాయ సహాయ సంచాలకులు ఎం. రామారావు, మండల వ్యవసాయ అధికారి పి. రంగాచారి, వెంకుపాలెం గ్రామ సర్పంచ్ రాపేటి నాగేశ్వరావు, వ్యవసాయ విస్తరణ అధికారులు, వ్యవసాయ శాఖ అధికారులు పాల్గొన్నారు.

దేవరాపల్లి : సేంద్రియ వ్యవసాయం ద్వారా రైతుకు మేలు జరుగుతుందని మాడుగుల శాసనసభ్యులు బండారు సత్యనారాయణమూర్తి అన్నారు. స్థానిక వ్యవసాయశాఖ కార్యాలయం వద్ద మంగళవారం ఎంపిపి చింతల బుల్లిలక్ష్మి అధ్యక్షతన రైతులకు వరి విత్తనాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్ష కార్యదర్శులు పెద్దాడ వెంకటరమణ, దొగ్గ నాయుడుబాబు, మాజీ ఎంపిపి కిలపర్తి భాస్కరరావు, సర్పంచ్ సబ్బవరపు పెంటమ్మ, జనసేన మండల అధ్యక్షులు గొర్లెపోటు రామ్మూర్తినాయుడు, వ్యవసాయ శాఖ అధికారి ఎల్వై కాంతమ్మ కూటమి నాయకులు పాల్గొన్నారు.

నేడు యలమంచిలిలో 'జనవాణి'

ప్రజాశక్తి-యలమంచిలి : యలమంచిలి జిల్లా పరిషత్ గెస్ట్‌హౌస్‌లో బుధవారం జనవాణి కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఎమ్మెల్యే సుందరపు విజయకుమార్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇక నుండి మండలాల వారీగా కాకుండా, నియోజకవర్గంలోని నాలుగు మండలాలకు చెందిన అర్జీదారులంతా ఇకపై యలమంచిలి జిల్లా పరిషత్ గెస్ట్‌హౌస్‌లోని ఎమ్మెల్యే ఛాంబర్లో ప్రతి బుధవారం ఉదయం 9 నుండి 11 గంటల వరకు జనవాణి నిర్వహిస్తున్నట్లు చెప్పారు.

'తల్లికి వందనం' డబ్బులు జమ కాక

ఆందోళనలో లబ్ధిదారులు

ప్రజాశక్తి-బుచ్చయ్యపేట : ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న తల్లికి వందనం పథకానికి సంబంధించి క్షేత్ర స్థాయిలో సిబ్బంది నిర్లక్ష్యం వల్ల కొంతమంది విద్యార్థుల తల్లుల ఖాతాలో నగదు జమ కాకపోవడంతో వారు ఆందోళన చెందుతున్నారు. మండలంలోని తురకలపూడి గ్రామానికి చెందిన బొట్ట అప్పలనరస, బొట్ట రమణ దంపతుల కుమార్తె రూపశ్రీ తురకలపూడి జిల్లా పరిస్థితి ఉన్నత పాఠశాలలో 9వ తరగతి చదువుతున్నది. తల్లికి వందనం నగదు ఆమె ఖాతాలో జమ కాలేదు. దీంతో ఆందోళన చెంది సచివాలయానికి వెళ్ళగా హౌస్ హోల్డ్ మ్యాపింగ్‌లో నమోదు కాలేదని తెలుసుకున్నారు. అర్హత ఉండి పథకాన్ని అమలు చేయడంలో సచివాలయ సిబ్బంది నిర్లక్ష్యంపై తీవ్ర అసంతృప్తి చెందారు. కూలి నాలీ చేసుకునే తమ వాళ్ళను ఇబ్బందులకు గురి చేయడం దారుణమన్నారు. సచివాలయ సిబ్బంది నిర్లక్ష్యంతోనే తమకు పథకం నిలిచిపోయిందని వాపోయారు. క్షేత్రస్థాయిలో సిబ్బంది చేసిన తప్పులు ప్రభుత్వానికి సంఘటనగా మారుతున్నాయి. మండలంలో 54 మంది వరకు వివరాలు తప్పుగా నమోదు కావడంతో మండల విద్యాశాఖ అధికారులు పూర్తి వివరాలను ఉన్నతాధికారులకు అందజేస్తున్నారు.

నిరాశ్రయ ఆదరణ ఆశ్రమం ఏర్పాటు చేయాలి

ప్రజాశక్తి-అనకాపల్లి : సుప్రీం కోర్టు ఆదేశాల మేరకు నిలువనీడలేని అనాథలకు జిల్లా ప్రధాన కేంద్రం అనకాపల్లి పట్టణంలో ప్రభుత్వం నిరాశ్రయ ఆదరణ ఆశ్రమం ఏర్పాటు చేయాలని కోరుతూ మంగళవారం సిద్దార్థ సోషల్ సర్వీస్ అండ్ కల్చరల్ అసోసియేషన్ అధ్యక్షులు బల్లా నాగభూషణం ఆధ్వర్యాన ఆర్‌డిఓ కార్యాలయం వద్ద ప్లకార్డులతో నిరసన తెలిపారు. అనంతరం ఆర్‌డిఓ కార్యాలయ పాలనాధికారి సుధాకర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనాథలకు ఆశ్రమం నిర్మించి వారిని ఆదుకోవాలని సుప్రీం కోర్టు ఆదేశాలను జారీ చేసిందని, అయితే దురదృష్టవశాత్తు జిల్లా కేంద్రంగా అనకాపల్లి ఏర్పాటు చేసినా నిరాశ్రయ ఆదరణ ఆశ్రమం నిర్మించలేదని పేర్కొన్నారు. ఎటువంటి ఆసరాలేక రోడ్లపైనే జీవిస్తున్న అనాథలు, అభాగ్యులు, మతి స్థిమితం లేనివారు, యాచకులు, ఇతర నిరాశ్రయులు జీవచ్ఛవాలుగా తమ బతుకులను గడుపుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయంపై జిల్లా కలెక్టర్ కె.విజయ క్రిష్ణన్, జిల్లా ప్రభుత్వ సాంఘిక సంక్షేమాధికారి బోని రామానందం, స్థానిక ప్రజాప్రతినిధులు దృష్టి సారించాలని కోరారు. కార్యక్రమంలో అసోసియేషన్ ప్రతినిధులు వినకోట నీలేషగుప్తా, పట్నాల కృష్ణ మోహన్, రొబ్బి మల్లేశ్వరరావు, బొడ్డు సోమరాజు, ఊడా నాగేశ్వరరావు, ఐవి.రమణమూర్తి, పిరాట్ల నరసింహమూర్తి పాల్గొన్నారు.

సమగ్ర శిక్ష ఉద్యోగుల బదిలీలకు 21లోగా దరఖాస్తు చేసుకోవాలి

ప్రజాశక్తి-అనకాపల్లి : అనకాపల్లి జిల్లా సమగ్ర శిక్ష అధీనంలో పనిచేస్తున్న కాంట్రాక్టు, ఔట్సోర్సింగ్ సిబ్బంది బదిలీలకు ఈనెల 19 నుంచి 21వ తేదీలోగా దరఖాస్తు చేసుకోవాలని సమగ్ర శిక్ష అదనపు పథక సమన్వయకర్త మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. సిబ్బంది పరస్పర అంగీకారం, అభ్యర్థనపై ఈ బదిలీలు ఉంటాయన్నారు. సమగ్ర శిక్ష రాష్ట్ర పథక సంచాలకులు విడుదల చేస్తున్న షెడ్యూల్ ప్రకారం అర్హులైన అభ్యర్థులు నిర్ణీత నమూనాలో దరఖాస్తులను కార్యాలయపు పనివేళల్లో సమగ్ర శిక్ష అనకాపల్లి వారికి అందజేయాలని తెలిపారు. బదిలీలు అనకాపల్లి జిల్లా పరిధిలో మాత్రమే ఉంటాయని, వివరాలకు కార్యాలయంలో సంప్రదించాలని కోరారు.

విద్యార్థులకు పాఠ్య పుస్తకాల పంపిణీ

ప్రజాశక్తి-దేవరాపల్లి : మండలంలోని బోయిల కింతాడ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు యూనిఫారం, పాఠ్య పుస్తకాలను గ్రామ సర్పంచ్ బూరె బాబురావు పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ బర్నికాల రత్నం చేతులు మీదుగా మంగళవారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్‌ఎం గోర్లి సత్యనారాయణ, పరమేష్, పాల్గొన్నారు.



పాఠ్యపుస్తకాలు అందిస్తున్న బాబూరావు తదితరులు

పర్మినెంట్ చేయండి.. లేదంటే సంక్షేమ పథకాలు వర్తింపజేయండి

జివిఎంసి జోనల్ కార్యాలయం ఎదుట పారిశుధ్య కార్మికుల ధర్నా

ప్రజాశక్తి-అనకాపల్లి

ఔట్ సోర్సింగ్ పద్ధతిలో పని చేస్తున్న మున్సిపల్ పారిశుధ్య కార్మికులకు తల్లికి వందనం, ఇతర సంక్షేమ పథకాలు అమలు చేయాలని, లేకుంటే తమను పర్మినెంట్ చేయాలని కోరుతూ సిఐటియు ఆధ్వర్యంలో జీవీఎంసీ జోనల్ కార్యాలయం ముందు మంగళవారం ధర్నా నిర్వహించారు. అనంతరం సూపరింటెండెంట్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్.శంకర్రావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన జీవో నెంబర్ 26లో పారిశుధ్య కార్మికులకు వేతనంతో సంబంధం లేకుండా తల్లికి వందనం అమలు చేయాలని ఉన్నప్పటికీ, మున్సిపల్ కార్మికుల ఎవరికి తల్లికి వందనం డబ్బులు రాలేదని తెలిపారు. నిత్యం పారిశుధ్య పనులు నిర్వహిస్తూ రోగాల బారిన పడుతున్నారని, వీరికి అతి తక్కువ వేతనాలు ఇస్తున్నారని తెలిపారు. ఎన్నికలకు ముందు తాము అధికారంలోకి వస్తే రూ.25000 ఆదాయంలోపు ఉన్న అందరికీ సంక్షేమ పథకాలు అమలు చేస్తామని చంద్రబాబు, టిడిపి నేతలు చెప్పారని, ఇప్పుడు పథకాల అమలు చేయడం లేదని పేర్కొన్నారు. భవిష్యత్తు పోరాటానికి కార్మికులు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు అజయ్, శ్రీను, నూకరాజు తదితరులు పాల్గొన్నారు.

యలమంచిలి : రాష్ట్రంలోని మున్సిపల్ ఔట్ సోర్సింగ్ కార్మికులందరికీ తల్లికి వందనం వర్తింపజేయాలని జిల్లా మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యాన మంగళవారం మున్సిపల్ కార్యాలయం ఎదుట ఇంజనీరింగ్, వాటర్ వర్కర్స్, శానిటేషన్ శాఖలకు చెందిన ఔట్ సోర్సింగ్ కార్మికులు ధర్నా నిర్వహించారు. అనంతరం అనంతరం కమిషనర్ ప్రసాదరాజుకు వినతి పత్రం సమర్పించారు. కార్యక్రమంలో ఎఐటియుసి నేత ఏసుదాసు, సూరిబాబు, సోంబాబు, కన్నాజీ, రవిచంద్ర, శ్రీనివాసరావు పాల్గొన్నారు.

అనకాపల్లి రూరల్ : ఆప్కాస్ ఉద్యోగులందరికీ తల్లికి వందనం తదితర ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలు చేసి ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవాలని జీవీఎంసీ మున్సిపల్ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి కోన లక్ష్మణ డిమాండ్ చేశారు. స్థానిక ఏఐటీయూసీ కార్యాలయంలో వాయిబోయిన శేఖర్ అధ్యక్షతన మంగళవారం జరిగిన మున్సిపల్ కార్మికుల సమావేశంలో ఆయన మాట్లాడారు. సమావేశంలో సోమధుల వెంకట లక్ష్మి, బంగారు రవి, ఎర్రం శెట్టిఅప్పలరాజు, సింగంపల్లి అజయ్, శంకర్, శ్రీనివాస్ పాల్గొన్నారు.



జివిఎంసి జోనల్ కార్యాలయం ఎదుట ధర్నా చేస్తున్న పారిశుధ్య కార్మికులు

చిరుద్యోగులకు తల్లికి వందనం వర్తింపజేయాలి

పరవాడ : చిరుద్యోగులందరికీ తల్లికి వందనం పథకాన్ని వర్తింపజేయాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు గనిశెట్టి సత్యనారాయణ డిమాండ్ చేశారు. మంగళవారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ అతి తక్కువ ఆదాయం వస్తున్న కాంట్రాక్ట్ ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులకు, స్కీం వర్కర్లకు, పంచాయతీ కార్మికులకు ప్రభుత్వ ఉద్యోగులు అనే పేరుతో తల్లికి వందనం అమలు చేయకపోవడం దారుణమన్నారు. వీరిలో అత్యధిక మంది రూ.10 వేలు కంటే తక్కువ వేతనం వచ్చే వారే అన్న విషయాన్ని ప్రభుత్వం గ్రహించాలన్నారు.

దిబ్బిడిలో విషాదఛాయలు

కూలి పనులకు వెళ్లిన గ్రామ మహిళ చెన్నై రోడ్డు ప్రమాదంలో మృతి

ప్రజాశక్తి-బుచ్చయ్యపేట

బతుకుతెరువుకు వలస వెళ్లి చెన్నైలో జరిగిన రోడ్డు ప్రమాదంలో మండలంలోని దిబ్బిడి గ్రామానికి చెందిన మహిళ మృతి చెందడంతో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. దిబ్బిడి గ్రామానికి చెందిన పడాల పాలమ్మ (38) కూలి పనుల కోసం చెన్నై వలస వెళ్లింది. ఈ నెల 3వ తేదీన సాయంత్రం చెన్నైలో కూలి పనులు చేసుకుని తమ నివాస ప్రాంతానికి తిరిగి వస్తుండగా ఆమెను కారు ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన పాలమ్మను స్థానికులు ఆసుపత్రికి తరలించారు. అక్కడ వైద్యం పొందుతూ సోమవారం రాత్రి పాలమ్మ మృతి చెందింది. పాలమ్మకు నీలకంఠాపురం గ్రామానికి చెందిన వ్యక్తితో 15 సంవత్సరాల క్రితం వివాహం జరిగింది. భార్యాభర్తల మధ్య మనస్పర్థలతో ఇద్దరూ విడిపోయారు. వీరికి 12 సంవత్సరాల యమున అనే కుమార్తె ఉంది. తల్లి రోడ్డు ప్రమాదంలో మృతి చెందడంతో కుమార్తె యమున ఒంటరైంది. బతుకుతెరువు కోసం వలస వెళ్లి మృత్యువాత పడడంతో కుటుంబీకులు శోకసముద్రంలో మునిగిపోయారు. ఈ మేరకు చెన్నైలో కేసు నమోదైనట్లు సమాచారం.



పాలమ్మ (ఫైల్‌ఫొటో) తల్లి మరణంతో ఒంటరైన కుమార్తె



కొత్తగా వేసిన తాగునీటి బోరును పరిశీలిస్తున్న రౌతు శ్రీనివాస్

గొల్లపేటలో కార్పొరేటర్ శ్రీనివాస్ పర్యటన

ప్రజాశక్తి-పరవాడ : గ్రేటర్ విశాఖ 79వ వార్డు లంకెలపాలెం పరిధి గొల్లపేటలో ఆ వార్డు కార్పొరేటర్ రౌతు శ్రీనివాస్ మంగళవారం పర్యటించారు. రూ.20 లక్షలతో నిర్మించిన సిసి రోడ్లు, కాలువలను పరిశీలించారు. అస్తవ్యస్తంగా ఉన్న డ్రైనేజీ వ్యవస్థను సరిచేయాలని అధికారులను ఆదేశించారు. స్థానికులు కొత్త వీధిలైట్లు కావాలని ఆయన్ను అభ్యర్థించారు. కొత్తగా వేసిన మంచినీటి బోరును పరిశీలించి వెంటనే దానిని వాడుకలోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో గొల్లపేట కూటమి నాయకులు, ఉరికోటి అప్పలనాయుడు, జగ అప్పలరాజు, ఎలమంచిలి పైడ్రాజు, ఉరుకుటి రాజు, దాసరి రామారావు పాల్గొన్నారు.

15వ ఆర్థిక సంఘం నిధులను విడుదల చేయాలి

సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు గనిశెట్టి

ప్రజాశక్తి- మునగపాక : 15వ ఆర్థిక సంఘం నిధులను వెంటనే విడుదల చేయాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు గనిశెట్టి డిమాండ్ చేశారు. ఈ మేరకు మంగళవారం స్థానిక పిఎసిఎస్ ఆవరణలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గ్రామపంచాయతీలు నిధులు లేమితో అభివద్ధి చేయలేక కొట్టు మిట్టాడుతున్నాయని తెలిపారు. 2024-25 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన 15వ ఆర్థిక సంఘం నిధులను కేంద్ర ప్రభుత్వం ఐదు నెలల కిందట రాష్ట్రానికి రెండో విడతలుగా సుమారు రూ.1,121 కోట్లను విడుదల చేసిందని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం పంచాయతీల వాటాను ఇవ్వకపోవడంతో గ్రామాల్లో పారిశుధ్యం, తాగునీటి సరఫరా నిలిచిపోతున్నాయని, గ్రీన్ అంబాసిడర్లకు జీతాలు ఇవ్వలేకపోతున్నారని పేర్కొన్నారు. గత వైసిపి సర్కార్ గ్రామపంచాయతీలను నిర్వీర్యం చేసిందని, నేడు కూటమి ప్రభుత్వం కూడా అదే పని చేయడంతో నిధుల లేమితో వర్షాకాలంలో గ్రామాల్లో పారిశుధ్యం పనులు కుంటుపడ్డాయని పేర్కొన్నారు. ప్రభుత్వం వెంటనే కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన రూ.1,121 కోట్లు ఆర్థిక సంఘం నిధులు తక్షణమే స్థానిక సంస్థలకు బదిలీ చేయాలని డిమాండ్ చేశారు. సమావేశంలో సిఐటియు నాయకులు ఎస్.బ్రహ్మాజీ, కాండ్రేగుల రాము పాల్గొన్నారు.




మాట్లాడుతున్న సిఐటియు నేత గనిశెట్టి సత్యనారాయణ

'పారదర్శకంగా ఉపాధ్యాయ బదిలీలు'

ప్రజాశక్తి-అనకాపల్లి రూరల్ : ఉమ్మడి విశాఖ జిల్లాలో ఉపాధ్యాయ బదిలీలు ఎటువంటి అవినీతి అక్రమాలకు తావు లేకుండా పారదర్శకంగా నిర్వహించారని, ఈ ఘనత విద్యాశాఖ మంత్రి లోకేష్‌కే దక్కుతుందని శాసన మండలి మాజీ సభ్యులు బుద్ధ నాగ జగదీశ్వరరావు పేర్కొన్నారు. పార్టీ కార్యాలయంలో మంగళవారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ ఉమ్మడి విశాఖ జిల్లాలో సుమారు 2200 మందికి స్థానచలనం కలిగిందన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర పెన్షనర్స్ అసోసియేషన్ కార్యదర్శి బుద్ధ కాశీ, జిల్లా కార్యదర్శి కాండ్రేగుల సత్యనారాయణ పాల్గొన్నారు.

గ్రంథాలయం సందర్శన

ప్రజాశక్తి-కశింకోట : జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి బి.కుమార్ రాజా తాళ్లపాలెం శాఖ గ్రంథాలయాన్ని మంగళవారం సందర్శించారు. గ్రంథాలయ నిర్వహణపై ఆరా తీశారు. గ్రంథాలయ పన్ను వసూలుపై దృష్టి పెట్టాలని, డిపాజిట్ మెంబర్స్‌ను ఎక్కువ మందిని చేర్పించాలని గ్రంథాలయ అధికారి జగన్‌కు సూచించారు.



రికార్డులను పరిశీలిస్తున్న గ్రంథాలయ సంస్థ కార్యదర్శి కుమార్‌రాజా

అనుమతి లేకుండా పాఠశాల నిర్వహణపై ఫిర్యాదు

ప్రజాశక్తి-కశింకోట : మండలంలోని ఈ.చౌడువాడ (కన్నూరుపాలెం) ఆనందపురం గ్రామాల పరిధిలో అనుమతి లేకుండా ప్రైవేటు పాఠశాల నిర్వహణపై స్థానికులు విద్యాశాఖ అధికారులకు ఫిర్యాదు చేశారు. ఈ నెల 12 నుండి పాఠశాలలు పున:ప్రారంభమైన నాటి నుండి ఇక్కడ పాఠశాలలో కొంత మంది విద్యార్థులతో తరగతులు నిర్వహిస్తున్నారని, కాని ఆ పాఠశాలకు గుర్తింపు లేదని ఆ ఫిర్యాదులో పేర్కొన్నారు. దీనిపై మండల విద్యాశాఖ అధికారి సురేష్‌ను వివరణ కోరగా డిఇఒ అనుమతి లేకుండా పాఠశాల నిర్వహించడంపై ఫిర్యాదు అందిందని, పాఠశాల యజమానికి నోటీస్ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు.

యోగా దినోత్సవాన్ని విజయవంతం చేయాలి

• ఏర్పాట్లపై సమీక్షలో శాసనసభ స్పీకర్, మంత్రులు



అనకాపల్లిలో ఏర్పాట్లపై సమీక్షిస్తున్న అసెంబ్లీ స్పీకర్ , మంత్రులు

ప్రజాశక్తి-అనకాపల్లి : ఈ నెల 21న విశాఖలో జరిగే 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని విజయవంతం చేయాలని రాష్ట్ర శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్న పాత్రుడు, జిల్లా ఇన్చార్జి మంత్రి కొల్లు రవీంద్ర, రాష్ట్ర హోంశాఖ మంత్రి వంగలపూడి అనిత, రాష్ట్ర టూరిజం శాఖ మంత్రి కందుల దుర్గేష్ పిలుపునిచ్చారు. ఈ మేరకు యోగా కార్యక్రమానికి అనకాపల్లి జిల్లా నుంచి ప్రజలను తరలించేందుకు చేయవలసిన ఏర్పాట్లపై మంగళవారం అనకాపల్లి కలెక్టరేట్ సమావేశ మందిరంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీ సీఎం రమేష్, మాజీ మంత్రి నిమ్మకాయల చిన్న రాజప్ప, శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ, పంచకర్ల రమేష్ బాబు, విజయ్ కుమార్, మాజీ ఎమ్మెల్యే గండి బాబ్జి, జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్, ఎస్పీ తుహిన్ సిన్హా , పలువురు అధికారులు పాల్గొన్నారు.

చోడవరం : ఈనెల 21న విశాఖపట్నంలో జరగనున్న యోగాంధ్ర కార్యక్రమం విజయవంతం చేయడానికి స్థానిక ఎమ్మెల్యే కేఎస్ఎన్ఎస్.రాజు మంగళవారం పార్టీ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో యోగా చోడవరం ఇన్ఛార్జి అమలాపురం శాసన సభ్యులు అయితబత్తుల ఆనందరావు, తూర్పు గోదావరి జిల్లా డిసిఎంఎస్ ఛైర్మన్ పచ్చుటి చంద్ర మౌళి , తెలుగు రైతు రాష్ట్ర ఉపాధ్యక్షుడు గూనూరు మల్లు నాయుడు పాల్గొన్నారు

నక్కపల్లి : నక్కపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో ఎంపిడిఒ సీతారామరాజు, ఆయుష్ డాక్టర్ కె. రఘు, జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ కె.శ్రీదేవి ఆధ్వర్యంలో మంగళవారం విద్యార్థులకు ప్రోటోకాల్ యోగాంధ్ర ఆసనాలపై యోగా గురువు దవరసింగి రాంబాబు శిక్షణ ఇచ్చారు.ఈ శిక్షణ పొందిన విద్యార్థులంతా జూన్ 21న విశాఖ కేంద్రంగా ప్రభుత్వం నిర్వహిస్తున్న అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకల్లో పాల్గొంటారన్నారు. పెదబోధిగలం హైస్కూల్ విద్యార్థులకు, ఉపాధ్యాయులకు మాస్టర్ ట్రైనర్ ఎన్ వి ఎస్ ఆచార్యులు యోగాసనాలపై శిక్షణ ఇచ్చారు.

చీడికాడ : యోగాంధ్ర కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని జైతవరం గ్రామ సర్పంచ్ కోడూరు సత్యవతి ఎంపీటీసీ పైలా ముత్యాలు నాయుడు పంచాయతీ కార్యదర్శి సిహెచ్. చందు కోరారు. మంగళవారం జైతవరం తాళ్లమాంబ దేవాలయం నుండి గ్రామ ప్రధాన రోడ్‌లో రామాలయం, సచివాలయం మీదుగా బిసి కాలనీ వరకు ర్యాలీ నిర్వహించారు. ఈనెల 21న విశాఖ ఆర్‌కె బీచ్‌లో యోగాంధ్రలో పాల్గొనాలని పిలుపునిచ్చారు.

గాజువాక : మానసిక ప్రశాంతతకు యోగా ఒక సాధనంలా పనిచేస్తుందని రామకృష్ణ మిషన్ యోగా గురువు అనిల్ తెలిపారు. అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా షీలానగర్ పెట్రోల్ బంక్ యాజమాన్యం, సిబ్బంది, భారత్ పెట్రోలియం అధికారులు మంగళవారం యోగాసనాలు వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, శరీరం, మనసు మధ్య సమన్వయం సాధించడానికి యోగా ఉపయోగపడుతుందన్నారు. దీనిని ప్రతి ఒక్కరూ దినచర్యలో భాగంగా సాధన చేసి ఆరోగ్యాన్ని మెరుగుపరుచుకోవాలని కోరారు. కార్యక్రమంలో వెంకన్న చౌదరితో పాటు,70 మంది సిబ్బంది పాల్గొన్నారు.

భీమునిపట్నం : అంతర్జాతీయ యోగా దినోత్సవ ప్రాధాన్యతను తెలియజేస్తూ స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులు మంగళవారం కళాశాలలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. ర్యాలీని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ పి.సురేఖ జెండా ఊపి ప్రారంభించారు.ఈ నెల 21న యోగా కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు.

పద్మనాభం : పద్మనాభం మండలంలోని 16 గ్రామ సచివాలయాల ద్వారా ఈ నెల 21న జరిగే యోగాంధ్ర కార్యక్రమానికి మండలం నుండి ఏడువేలు మంది పాల్గొనేలా ఏర్పాట్లుచేసామని ఎంపిడిఒ ఎం.విజయ్ కుమార్ తెలిపారు. ఈ ఏర్పాట్లపై ఎంపిపి రాంబాబు ఆధ్వర్యాన సమీక్షించారు. ఈ కార్యక్రమంలో కె.దామోదరరావు, కె.నగేష్‌కుమార్ పాల్గొన్నారు.

అరిలోవ : యోగా దినోత్సవాన్ని విజయవంతం చేయాలని కార్పొరేటర్ కెళ్ళ సునీత సత్యనారాయణ విజ్ఞప్తి చేశారు. అరిలోవ చివరి బస్టాప్ వద్ద గల కల్యాణ మండపంలో సచివాలయ సిబ్బంది, ఆర్‌పిలు, కూటమి నాయకులతో ఆమె సమావేశమయ్యారు. ఈ కార్యక్రమంలో పోత్రకొండ ధర్మారావు, అప్పలకొండ, సురేష్ పాల్గొన్నారు.

ఆనందపురం : అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని విజయవంతం చేయాలని టిడిపి భీమిలి నాయకుడు బంటుపల్లి శ్రీనివాసరావు పిలుపునిచ్చారు.ప్రపంచ యోగా డేను అందరూ విజయవంతం చేయాలని సీనియర్ రాష్ట్ర దళిత మోర్చా ప్రతినిధి ఉప్పాడ అప్పారావు పిలుపునిచ్చారు.

ఎంవిపి.కాలనీ : ఆరోగ్య విశాఖ ఆవిర్భావమే లక్ష్యంగా యోగాంధ్ర కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని నగర మేయర్ పీలా శ్రీనివాసరావు అన్నారు. మంగళవారం జివిఎంసి జోన్-3 పరిధి ఎంవిపి కాలనీలోని ఎస్3 స్పోర్ట్స్ ఎరీనాలో జివిఎంసి ఆధ్వర్యంలో నిర్వహించిన యోగా కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. డిప్యూటీ మేయర్ దల్లి గోవిందరాజు, మాజీ శాసనమండలి సభ్యులు పివిఎన్ మాధవ్, జివిఎంసి అదనపు కమిషనర్ డివి.రమణమూర్తి, కార్పొరేటర్లు పి.ఉషశ్రీ, గొలగాని వీరారావు, బిపిన్ కుమార్ జైన్ పాల్గొన్నారు.

అధికారులు సమన్వయంతో పనిచేయాలి : కృష్ణబాబు

ఎంవిపి కాలనీ : అధికారులు సమన్వయంతో పనిచేసి అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని విజయవంతం చేయాలని వైద్య ఆరోగ్యశాఖ ప్రత్యేక కార్యదర్శి ఎంటి.కృష్ణబాబు పేర్కొన్నారు. మంగళవారం ఎయు. కన్వెన్షన్ సెంటరులో ఏర్పాటు చేసిన కమాండ్ కంట్రోల్ కేంద్రంలో యోగాంధ్ర విధుల ప్రత్యేక అధికారులు, పోలీసు, వివిధ శాఖల అధికారులతో బస్సుల ఏర్పాటు, ప్రజలు, విద్యార్థుల తరలింపు, పార్కింగు, ట్రాఫిక్, పారిశుధ్యం తదితర ఏర్పాట్లపై సమీక్షా సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విజయనగరం, శ్రీకాకుళం, పాడేరు, అనకాపల్లి జిల్లాల నుండి వచ్చే ప్రజలను వారికి కేటాయించిన బ్లాకులకు నేరుగా తరలించాలన్నారు. పార్కింగ్ ప్రదేశాల్లో మైక్, లైటింగు ఏర్పాటు చేయాలని అన్నారు. ప్రతి బస్సుపై సంబంధిత సచివాలయం వివరాలను తెలియజేస్తూ బ్యానరు ఏర్పాటు చేయాలని తెలిపారు.



షీలానగర్ పెట్రోల్ బంక్ వద్ద యోగాసనాలు వేస్తున్న సిబ్బంది

విత్తనశుద్ధితో తెగుళ్లు దూరం

'పొలం పిలుస్తోంది'లో రైతులకు అవగాహన



విన్తనశుద్ధిపై అవగాహన కల్పిస్తున్న అధికారులు

ప్రజాశక్తి -నక్కపల్లి : విత్తన శుద్ధితో వరిలో వచ్చే వేరు కుళ్ళు తెగులు, అగ్గి తెగులు, పొడ తెగుళ్ల ఇతర చీడపీడలను నివారించవచ్చునని మండల వ్యవసాయాధికారి ఉమా ప్రసాద్ సూచించారు. మంగళవారం మండలంలోని గుల్లిపాడు, దోసలపాడు గ్రామాల్లో పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా వరిలో వచ్చే తెగుళ్ల నివారణపై రైతులు అవగాహన కలిగి ఉండాలని సూచించారు. విత్తనశుద్ధి చేసి నాటుకోవడం ఎంతో మేలన్నారు. కిలో వరి విత్తనాలకు సుడోమోనాస్ 10గ్రాముల పొడిని కలిపి విత్తనశుద్ధి చేసుకోవాలన్నారు. వరి సస్యరక్షణ చర్యలపై సూచనలు చేశారు. ఆయా గ్రామాల్లోని పలువురు రైతులకు సగం రాయితీపై ఆధునిక వ్యవసాయ పనిముట్లను పాయకరావుపేట నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కన్వీనర్ కొప్పిశెట్టి వెంకటేష్, మండల అధ్యక్షులు గింజాల లక్ష్మణరావు రైతులకు అందజేశారు. ప్రభుత్వం అందిస్తున్న పథకాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. లాభసాటి వ్యవసాయం కోసం వ్యవసాయ శాఖ సూచనలు పాటించాలన్నారు. కార్యక్రమంలో గుల్లిపాడు సర్పంచ్ సూరిబాబు, కూటమి నాయకులు రమేష్, వర ప్రసాద్, రాజేష్,సోము ,సత్యనారాయణ,వెంకటరమణ ,చిట్టి బాబు, ఏ ఈ ఓ సత్యనారాయణ,సాయి, ఆర్ ఎస్ కె సిబ్బంది సత్యనారాయణ,మోహన్, రాకేష్ పాల్గొన్నారు.

జోగుంపేటలో పొలం పిలుస్తోంది

గొలుగొండ : మండలంలోని జోగంపేటలో మంగళవారం వ్యవసాయాధికారి సుధారాణి ఆధ్వర్యంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రైతుల పొలాలను క్షేత్ర స్థాయి పర్యటన చేశారు. అనంతరం రైతులకు ఉపయోగపడే పలు సూచనలు, సలహాలు అందజేశారు.కార్యక్రమంలో జోగుంపేట మాజీ సర్పంచ్ సుర్ల సీతారామమూర్తి, సాలికమల్లవరం పంచాయతీటిడిపి అధ్యక్షులు పెదిరెడ్ల మల్లేశ్వరరావు, జోగంపేట ఆర్‌బికే సచివాలయం సిబ్బంది పి.సత్యవేణి, పలువురు రైతులు పాల్గొన్నారు.

తల్లులతో బ్యాంకులు కిటకిట

'తల్లికి వందనం' డబ్బులు విత్‌డ్రాకు బారులు



బ్యాంకుల వద్ద బారులు దీరిన తల్లులు

ప్రజాశక్తి- కోటవురట్ల: సూపర్ సిక్స్ హామీల అమలులో భాగంగా తల్లికి వందనం పథకాన్ని కూటమి ప్రభుత్వం అమలు చేస్తూ, తల్లుల బ్యాంకు ఖాతాల్లో డబ్బులు జమ చేశారు. తల్లుల ఖాతాల్లో జమ అయిన సొమ్ములను విత్‌డ్రా చేసేందుకు రెండు రోజులుగా బ్యాంకులు వద్దకు తల్లులు రావడంతో అవికిటకిటలాడుతున్నాయి, వివిధ గ్రామాల నుంచి మండల కేంద్రానికి చేరుకొని ఆయా బ్యాంకుల వద్ద క్యూలైన్లలో పడిగాపులు పడుతూ, సొమ్ములను విత్‌డ్రా చేసుకుంటున్నారు మండల కేంద్రంలో జీరో అకౌంట్ బ్యాంకు ఖాతాలు తెరిచిన లబ్ధిదారుల సైతం కిటకిటలాడుతూ ఉండటం గమనార్హం, కాగా కొంతమంది పాత బకాయిల కోసం కోతలు విధిస్తున్నట్లు ఖాతాదారులు వాపోతున్నారు.

20న విశాఖ వస్తున్న వైఎస్.షర్మిల

ప్రజాశక్తి - విశాఖ కలెక్టరేట్ : ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షురాలు వై.ఎస్ షర్మిలారెడ్డి ఈనెల 18 నుంచి 3 రోజుల పాటు ఉత్తరాంధ్ర జిల్లాల పర్యటనకు వస్తున్నారు. దీనిలో భాగంగా ఈ నెల 20న విశాఖపట్నం వస్తున్నారు. ఆరోజు ఉదయం 10 గంటలకు జగదాంబజంక్షన్ సమీపంలోని జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో పార్టీ జిల్లా నాయకుల సమావేశంలో ఆమె పాల్గొని ప్రసంగిస్తారని, పార్టీ జిల్లా అధ్యక్షుడు హసిని వర్మ మీడియాకు తెలిపారు. ఉత్తరాంధ్ర పర్యటనలో భాగంగా షర్మిల బుధవారం విశాఖపట్నం ఎయిర్ పోర్ట్‌కు చేరుకుంటారని, అక్కడ నుంచి నేరుగా అరకు వెళ్లి మధ్యాహ్నం 3:30 గంటలకు అల్లూరి సీతారామరాజుజిల్లా కాంగ్రెస్ కార్యకర్తల సమావేశంలో పాల్గొంటారని తెలిపారు. అదేరోజు విజయనగరం చేరుకుని రాత్రి అక్కడ బస చేస్తారని, గురువారం ఉదయం 10 గంటల నుంచి విజయనగరం జిల్లా కాంగ్రెస్ సమావేశాల్లో పాల్గొంటారని తెలిపారు. అక్కడినుంచి శ్రీకాకుళం వెళ్లి 3:30 గంటలకు శ్రీకాకుళం జిల్లా కాంగ్రెస్ సమావేశంలో పాల్గొంటారని,అనంతరం నేరుగా ఆమె విశాఖ నగరానికి చేరుకొని రాత్రి బస చేస్తారని తెలిపారు. మరుసటి రోజు ఉదయం విశాఖ జిల్లా కాంగ్రెస్ సమావేశంలో పాల్గొంటారని, మధ్యాహ్నం భోజనం అనంతరం అనకాపల్లి వెళ్లి, మధ్యాహ్నం 3 గంటలకు అనకాపల్లి జిల్లా కాంగ్రెస్ సమావేశంలో పాల్గొంటారని ఆయన తెలిపారు.

ప్రయాణ సంకటం!

- అధ్వానంగా నర్సీపట్నం, కృష్ణదేవిపేట రోడ్డు
- నిండా గోతులు, పాడైన కల్వర్టులపై వాహనదారుల పాట్లు
- ఎన్నిసార్లు మొరపెట్టుకున్నా పట్టించుకోని అధికారులు



పూర్తిగా ఛిద్రమై నీరు నిండిన గోతులతో ఎన్‌కె.రోడ్డు

ప్రజాశక్తి-గొలుగొండ : నర్సీపట్నం, కృష్ణదేవిపేట మార్గంలో ప్రయాణం ప్రాణసంకటంగా మారిందని వాహనదారులు ఆవేదన చెందుతున్నారు. నిత్యం రద్దీగా ఉండే ఈ మార్గంలో పలు కల్వర్టులు లేకపోవడంతో వాహనదారులు తరచూ ప్రమాదాల బారిన పడుతున్నారు. ఈ మార్గంలో కొత్తగా వెళ్లే వాహన దారులకు రోడ్డుపై అవగాహన లేక బోల్తా పడిన సంఘటనలు లేకపోలేదు. కల్వర్టులు లేక తరచూ రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయి. ముఖ్యంగా లింగంపేట, ఆరిల్లోవ అటవీ ప్రాంతం, ఆరిలోవ టవర్ ప్రాంతంలో ఈ సమస్య అధికంగా ఉంది. వెంటనే ఈ రోడ్డును అభివృద్ధి చేసి వాహనదారుల ఇక్కట్లు తొలగించాలని కోరుతున్నారు.



రహదారి మలుపుల్లో ప్రమాదభరితంగా ఉన్న గోతులు

ఎన్‌సిసి వార్షిక శిక్షణా శిబిరం పోటీల్లో

శ్రీ ప్రకాష్ విద్యార్థుల ప్రతిభ

వాలీబాల్ పోటీల్లో బంగారు పతకం కైవసం



ప్రతిభ చూపిన విద్యార్థులను అభినందిస్తున్న ప్రకాష్ యాజమాన్యం

ప్రజాశక్తి -పాయకరావుపేట: ఆరవ ఆంధ్రా ఎన్‌సిసి నావెల్ యూనిట్ ఆధ్వర్యంలో సూరంపాలెంలో ఈ నెల 8 నుండి 17 వరకు జరిగిన వార్షిక శిక్షణా శిబిరంలో నిర్వహించిన పోటీల్లో శ్రీ ప్రకాష్ విద్యార్థులు సత్తాచాటారు. వాలీబాల్ పోటీల్లో ఎల్ సాయి భువనేష్, డి కృష్ణసాయితేజ, బి నరసింహ, కె. కవి వర్ధన్, ఎ చంద్రశేఖర్, టి రామ్ మణికంఠ మంచి ప్రతిభను ప్రదర్శించి మొదటి స్థానంలో నిలిచి బంగారు పతకాలు సాధించారు. క్యాంప్ కమాండెంట్ కల్నల్ అజయ్ యాదవ్, గ్రూప్ కమాండర్ రితిన్ మోహన్ అగర్వాల్, ఎస్ ఎం గోవిందరావు నాయకత్వంలో నిర్వహించిన శిబిరానికి 10 జూనియర్ డివిజన్, జూనియర్ వింగ్, ఏడవ సీనియర్ డివిజన్, సీనియర్ వింగ్‌లకు చెందిన 478 మంది క్యాడెట్లు ఈ వార్షిక శిక్షణా శిబిరంలో పాల్గొన్నారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులను విద్యా సంస్థల అధినేత సిహెచ్‌వికె నరసింహారావు, సంయుక్త కార్యదర్శి విజయ్ ప్రకాష్, సీనియర్ ప్రిన్సిపల్ ఎమ్‌వివిఎస్ మూర్తి, విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు అభినందించారు.

ఉపాధి కూలీలకు మజ్జిగ పంపిణీ



మజ్జిగ ప్యాకెట్లు అందజేస్తున్న రాజేశ్వరరావు

ప్రజాశక్తి -నర్సీపట్నం టౌన్ :జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో భాగంగా గబ్బాడ, నీలంపేట, రావణపల్లి రిజర్వాయర్ పరిధిలోని పంట కాలువల్లో పూడికతీత, జంగిల్ క్లియరెన్స్ పనులను చురుగ్గా సాగుతున్నాయిఈ పనుల్లో 300 మంది ఉపాధి హామీ కూలీలు పాల్గొన్నారు. మంగళవారం పనిప్రదేశాన్ని సందర్శించిన రావణాపల్లి జలాశయం నీటిసంఘం కమిటీ చైర్మన్ రుత్తుల రాజేశ్వరరావు తన సొంత నిధులతో కూలీలకు సరిపడా మజ్జిగ ప్యాకెట్లను తీసుకొచ్చి వాటిని పంపిణీ చేసి తమ ఉదారతను చాటారు.

ఈ సందర్భంగా చైర్మన్ రాజేశ్వరరావు మాట్లాడుతూ, ప్రస్తుత ఖరీఫ్ సీజన్‌కు రావణపల్లి రిజర్వాయర్ పరిధిలోని ఆయకట్టు భూములకు సజావుగా సాగునీటి సరఫరాకు పంటకాలువల్లోని పిచ్చిమొక్కలు, పూడికలను తొలగిస్తున్నామన్నారు. మండు టెండల్లో పనుల్లో పాల్గొన్న కూలీల దాహార్తిని తీర్చేందుకు తనవంతు సాయంగా మజ్జిగ ప్యాకెట్లు తెచ్చి ఇచ్చానన్నారు. కార్యక్రమంలో వార్డు ఇన్‌ఛార్జి లాలం మురళీకృష్ణ, 8వ వార్డు కౌన్సిలర్ డబ్బీర్ శ్రీకాంత్, డాబా శ్రీను పాల్గొన్నారు.

ప్రజలకు అందుబాటులో ఉండాలి

ప్రజాశక్తి -నక్కపల్లి : గ్రామాల్లో ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ, రెవిన్యూ పరమైన సమస్యలు ఎప్పటికప్పుడు పరిష్కారం చేయాలని తహసిల్దార్ నరసింహమూర్తి అన్నారు. మంగళవారం తహసిల్దార్ కార్యాలయంలో విఆర్వోలు, సర్వేయర్, కార్యాలయం సిబ్బంది తో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా తహసిల్దార్ నరసింహామూర్తి మాట్లాడుతూ ప్రజల నుండి వచ్చిన రెవిన్యూ పరమైన అర్జీలను పెండింగ్ లేకుండా చూడాలన్నారు. ప్రజల మన్ననలు పొందే విధంగా రెవెన్యూ సిబ్బంది సేవలు అందించాలని సూచించారు. పెండింగ్ హౌస్ సైట్ దరఖాస్తుల విచారణ పూర్తి చేయాలని, వాటర్ టాక్స్ కలెక్షన్ చేయాలన్నారు. ఎస్ రాయవరం మండలం, రేవు పోలవరం లో బుధవారం ఉదయం జరగనున్న యోగాంధ్ర కార్యక్రమానికి రెవెన్యూ సిబ్బంది అందరూ హాజరు కావాలన్నారు.

ఎంఆర్‌సిలకు ప్రభుత్వ పథకాలివ్వాలి



మాట్లాడుతున్న సిఐటియు నేత రాజు

ప్రజాశక్తి -నర్సీపట్నం టౌన్ : స్వచ్ఛభారత్ మిషన్‌లో పనిచేస్తున్న మండల రిసోర్స్ కోఆర్డినేటర్లు (ఎంఆర్‌సి)లకు తల్లికి వందనం, ఇతర ప్రభుత్వ సంక్షేమ పథకాలను వర్తింపజేయాలని సిఐటియు జిల్లా కార్యదర్శి అడిగర్ల రాజు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎస్‌డబ్ల్యూపిసి నిర్వహణ, వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణం, నిర్వహణ, పారిశుధ్య నిర్వహణ తదితర పనులు చేస్తున్న ఎంఆర్‌సిలను ఆప్కాస్‌లో అవుట్‌సోర్సింగ్ ద్వారా నియమించారన్నారు. వీరికి ప్రతినెలా వేతనం సక్రమంగా అందకపోగా, ఎపుడు వస్తుందో కూడా తెలియదని, స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్‌కు బడ్జెట్ కేటాయింపులపైనే ఆధారపడి ఉంటుందన్నారు. ఉద్యోగం చేస్తున్న వీరికి ఇస్తున్నది అరకొర వేతనాలైనా సకాలంలో అందకపోవడంతో కుటుంబపోషణకు ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఇటువంటి పరిస్థితుల్లో వీరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలకు అనర్హులుగా పరిగణించడం సరికాదన్నారు. ప్రభుత్వాలు దీనిపై పరిశీలన చేసి, ఎంఆర్‌సిలతోపాటు కాంట్రాక్టుపద్ధతిన పనిచేస్తున్న అందరు ఉద్యోగులకు ప్రభుత్వ పథకాలను వర్తింపజేయాలని కోరారు కార్యక్రమంలో సిఐటియు నాయకులు ఈరెల్లి చిరంజీవి, బుంగా గంగరాజు పాల్గొన్నారు.

రైతన్నల ప్రయోజనాలకు ప్రాధాన్యత



ఆధునిక వ్యవసాయ పరికరాలు అందజేస్తున్న ఎమ్మెల్యే బండారు

ప్రజాశక్తి- చీడికాడ : రైతన్నల సంక్షేమం, ప్రయోజనాలకు కూటమి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని స్థానిక ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి అన్నారు. మంగళవారం చీడికాడ రైతు సేవా కేంద్రంలో పలువురు రైతులకు రాయితీపై వ్యవసాయ పనిముట్లు వరివిత్తనాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వ్యవసాయాధికారి ఎ.కృష్ణవేణి ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఎమ్మెల్యే బండారు మాట్లాడుతూ, ప్రభుత్వ పథకాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. రైతులకు ఖరీఫ్ సీజన్‌లో రాయితీపై ఇస్తున్నపవర్ టిల్లర్లు, దమ్ము సెట్లు, దుక్కి సెట్లు, స్ప్రేయర్లు వంటి వ్యవసాయ పరికరాలను వినియోగించుకోవాలన్నారు. ఎఒ కృష్ణవేణి మాట్లాడుతూ చీడికాడ మండలానికి సంబంధించి 993 క్వింటాలు అవసరమని ఇండెంట్ పెట్టగా ప్రస్తుతానికి 918 క్వింటాలు ఎపి సీడ్స్ వరి విత్తనాలు వచ్చాయన్నారు. వివిధ రైతు సేవా కేంద్రాలలో క్వింటాలుకు 1000 సబ్సిడీ చొప్పున రైతులకు అందజేస్తామన్నారు. ఆర్‌జిఎల్ 2537, ఎంటియు 1121, ఎంటియు 1224, ఎంటియు 1262, ఆర్ఎన్ఆర్15048, బిపిఇ 5204, బిపిటి3291. ఎంటియు -1318 రకాలు అందుబాటులో ఉన్నాయి. విత్తన మొలక శాతం 85 పైన ఉన్న విత్తనాలను మాత్రమే రైతులకు సరఫరా చేస్తామని, రైతులు ఆధార్, భూమి వివరాలతో రైతు సేవా కేంద్రానికి తీసుకువెళ్లి కృషి యాప్‌లో ఆన్‌లైన్‌లో విత్తనాలు పొందవచ్చన్నారు. వ్యవసాయ యాంత్రీకరణ లో భాగంగా మండలంలో 21పవర్ టిల్లర్లు, 17దమ్ము, దుక్కి సెట్లు, 21 బ్యాటరీ స్ప్రేయర్లు, 3 రోటావీటర్లు సబ్సిడీ పై అందజేశారు. కార్యక్రమంలో టిడిపి కూటమి నాయకులు రైతులు సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు

కె.కోటపాడు : మండలంలోని ఆర్లి, వారాడ, పైడంపేట, రొంగలి నాయుడుపాలెం, కొరువాడ, మేడిచర్ల గ్రామాల్లో రైతులకు పవర్ టిల్లర్లు, విత్తనాలను మాడుగుల ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి మంగళవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కె కోటపాడు మండలానికి 14 పవర్ టిల్లర్లు మంజూరు చేసినట్లు చెప్పారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు రొంగలి మహేష్, జూరెడ్డి రాము, సబ్బవరపు రామునాయుడు, పూడి నారాయణమూర్తి, మండల వ్యవసాయ అధికారి సోమశేఖర్, వ్యవసాయశాఖ సిబ్బంది పాల్గొన్నారు.

సమస్యలపై అధికారులను నిలదీత



మండల సమావేశంలో మాట్లాడుతున్న ఎంపిపి మణికుమారి

ప్రజాశక్తి-గొలుగొండ : మండలంలోని పలు సమస్యలపై అధికారులను ప్రజాప్రతినిధులు నిలదీశారు. మంగళవారం ఎంపిపి గజ్జలపు మణికుమారి అధ్యక్షతన గొలుగొండ మండల సర్వసభ్యసమావేశం జరిగింది. ఈ సమావేశంలో ముందుగా ఎజెండా ప్రకారం ఆయా శాఖల అధికారులు తమ శాఖలకు సంబంధించి ప్రగతి నివేదికలను చదివి వినిపించారు.

ఏఎల్.పురంలో కొత్తగా విఆర్‌పిల నియామకంపై ప్రజా ప్రతినిధులఅంతా అధికారులను నిలదీశారు. ఎన్.కంఠారంలో విఆర్‌పి నియామకం గ్రామస్తులకు గానీ, స్థానిక సర్పంచ్ కానీ తెలియకుండా చేశారని, తమ గ్రామస్తులను తప్పుదారి పట్టించి అధికారులు విఆర్‌పిలను నియామకం చేయడం ఎంతవరకు సమంజసమని కంఠారం సర్పంచ్ రాజేశ్వరి అధికారులను నిలదీశారు. ఏఎల్.పురంతో పాటుగా పలు గ్రామాల్లో విద్యుత్ సమస్యలపై ట్రాన్స్‌కో అధికారులు పనితీరు బాగోలేదని ప్రజాప్రతినిధులు సమస్యలు లేవనెత్తారు. ప్రస్తుతం వాతావరణ పరిస్థితులు మారుతున్న కారణంగా జ్వరాలు డయేరియా వచ్చే అవకాశం ఉంటుందని, ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని, గొలుగొండ పిహెచ్‌సి వైద్యాధికారి శ్యామ్ తెలిపారు. గ్రామాల్లో పారిశుధ్యం క్లోరినేషన్ కార్యక్రమాలను చేయడానికి తప్పనిసరిగా ప్రజాప్రతినిదులు సహాయ సహకారాలు అందించాలనికోరారు. ఇప్పటివరకు గర్భిణులకు ప్రభుత్వం అందించే నగదు,పోషకాహారం ఇకనుంచి ఐసిడిఎస్ ప్రాజెక్టు ద్వారా లబ్ధిదారులకు అందుతాయని ప్రజా ప్రతినిధులకు తెలియజేశారు. హౌసింగ్, తాగునీరు, పశువైద్యం వెలుగు తదితర శాఖలపై సమీక్ష నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపిడిఒ మేరీ రోజ్, తహశీల్దార్ శ్రీనివాసరావు, వైస్ ఎంపీపీలు సుర్ల బాబ్జి, జక్కు నాగమణి, పలువురు సర్పంచులు ఎంపిటిసిలు పలు శాఖల మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

సచివాలయంలో 'తల్లికి వందనం'

దరఖాస్తుల స్వీకరణ



ఉపమాక లో దరఖాస్తులు అందజేస్తున్న తల్లిదండ్రులు

ప్రజాశక్తి -నక్కపల్లి : తల్లికి వందనం పథకం దరఖాస్తుదారులతో గ్రామసచివాయాలు నిండిపోయాయి. ఈ పథకం కింద అనర్హత పొందిన లబ్ధిదారులు గ్రామ సచివాలయాల్లో దరఖాస్తు చేసుకోవాలని విద్యాశాఖ వెల్లడించడంతో వారంతా మళ్లీ దరఖాస్తు చేసేందుకు క్యూ కట్టారు. నెలసరి విద్యుత్ వినియోగం సగటున 300 యూనిట్లు కంటే ఎక్కువగా ఉండటం, కుటుంబం,, లబ్ధిదారులకు సాగు భూమి 3 ఎకరాల కంటే ఎక్కువగా ఉండం, కుటుంబంలో రూ.12 వేల టే ఎక్కువ జీతం తీసుకున్నవారు, ఆదాయ పన్ను చెల్లించడం వంటి కారణాలుగా పలువురిని అనర్హుల జాబితాలో చేర్చి ఇటీవల తల్లికి వందనం పథకం కింద వారి ఖాతాలకు డబ్బులు జమకాలేదు. సచివాలయాల వద్ద, ఆన్‌లైన్‌లోనూ ప్రకటించిన జాబితాలో అనర్హతకు కారణాలను గుర్తించిన లబ్ధిదారులు వాటికి సంబంధించిన ఆధారాలతో దరఖాస్తు చేస్తున్నారు.ఎక్కువ మంది లబ్ధిదారులకు విద్యుత్ వినియోగం కారణాలనే చూపుతూ అనర్హులుగా తేల్చడంతో ఎపిఇపిడిసిఎల్ కార్యాలయాల చుట్టూ తిరిగి, తమ విద్యుత్ కనెక్షన్లకు సంబంధించిన బిల్లులను తీసుకుని వాటి ఆధారంగా దరఖాస్తులు అందజేస్తున్నారు.

ఆశ్రమ పాఠశాలలో ప్రవేశాలకు దరఖాస్తులు

ప్రజాశక్తి -డుంబ్రిగుడ: మండలంలోని కించమండ గిరిజన ఆశ్రమ పాఠశాలలో మూడో తరగతి నుంచి పదవ తరగతి వరకు విద్యార్థుల ప్రవేశాలకు దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం గెన్ను తెలిపారు. ప్రవేశం పొందాలని ఆసక్తి ఉన్న విద్యార్థులు తమ ఒరిజినల్ సర్టిఫికెట్లతో పాఠశాలలో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.కార్యక్రమంలో ఆ పాఠశాల డిప్యూటీ వార్డెన్ కె.రాంబాబు పాల్గొన్నారు.

